**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.30-10-2019న బుధవారం సాయంత్రం గం.04.30 ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/30- విజయవాడ నగర పరిధిలో గల హెచ్.టి లైను (కరెన్సీ నగర్ నుండి గురునానక్ కాలనీ రోడ్డు వరకు) జోనల్ డెవలప్మెంట్ ప్లాను ప్రకారము 100'-0" రోడ్డు వెడల్పు చేయుటలో భాగంగా రోడ్డు ఇరుపైపులా 25 నిర్మాణములు మరియు 133 ఖాళీ స్థలములు మొత్తము 158 కలవు. అందులో 25 నిర్మాణములు తొలగించవలసి యున్నది. సదరు ఇళ్ళ నిర్మాణాలు తొలగించుటకు (స్ట్రక్చరల్ వాల్యుయేషన్ ఎస్టిమేషన్ తయారుచేయుట కొరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్&బి) విజయవాడ వారిని కోరగా వారి లేఖ నెం.5401/AT02/V.S/HT Line Pantakaluva road/18, ది.14-12-2018 ద్వారా ఈ క్రింది తెలిపిన 25 మంది యజమానుల యొక్క నిర్మాణాల విలువను (స్ట్రక్చరల్ వాల్యుయేషన్) మదింపు చేసి పంపియున్నారు.

| హెచ్.టి.లైను రోడ్డు విస్తరణ (కరెన్సీ నగర్ నుండి గురునానక్ కాలనీ రోడ్డు వరకు) | | | | |
|---|---|---|---|---|
| వ. నెం. | అడ్రస్ | పేరు | స్ట్రక్చర్ టైపు | ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్& బి) వారు నిర్ణయించిన స్ట్రక్చరల్ కాంపెన్సేషన్ (రూపాయలలో) |
| 1 | 48-10-11 | శ్రీమతి చెక్కా రమణమ్మ | AC Sheet Roof | 487885 |
| 2 | Church | జాన్ విలియమ్స్ | AC sheet roof & compound wall | 269149 |
| 3 | 48-13-1/4 | శ్రీ పి. కృష్ణార్జున రావు తండ్రి: సుబ్బయ్య | AC Sheet Roof & Compound wall | 570543 |
| 4 | 48-13-38 | శ్రీమతి టి.కమలాబాయి భర్త: శ్రీ టి.వెంకటేశ్వరరావు | AC sheet roof & compound wall | 333907 |
| 5 | 48-13-1/3A | శ్రీ బత్తినపాటి నాగ బ్రహ్మాచారి తండ్రి: సుబ్బారావు | AC sheet roof | 135153 |
| 6 | | శ్రీమతి నేరుసు శ్రీలక్ష్మి భర్త: నాగ రాజు D.No. 48-13-1/3 | Tached | 55106 |
| 7 | 48-13-14 | శ్రీ ఉప్పు పెద ఏడుకొండలు తండ్రి: పేద సుబ్బయ్య | AC sheet roof & compound wall | 140944 |
| 8 | 48-13-4 | శ్రీ చేన ఏడుకొండలు తండ్రి: పేద సుబ్బయ్య | AC sheet roof & compound wall | 140944 |
| 9 | 48-13-14A | శ్రీ ఉప్పు మస్తాన్ తండ్రి: ఏడుకొండలు | Tached | 20307 |

| | | | | |
|---|---|---|---|---|
| 10 | | శ్రీ బత్తుల శ్రీను<br>తండ్రి: హనుమయ్య | Tached | 16418 |
| 11 | 54-1-17/3H | శ్రీ ఎన్.చిన అంకిరెడ్డి | RCC roof | 205447 |
| 12 | 54-1-17/3 | శ్రీ వి.వి.కృష్ణా రెడ్డి | RCC roof &<br>Compound wall | 409597 |
| 13 | 54-1-9F | శ్రీ నల్లూరు  సుభాకర రావు<br>తండ్రి: (లేటు) ఎన్.<br>కృష్ణారావు | AC sheet roof &<br>compound wall | 140543 |
| 14 | 54-1-9D | శ్రీమతి నల్లూరు సంధ్యా<br>రాణి<br>భర్త: (లేటు) ఎన్.<br>కృష్ణారావు | RCC Roof . AC<br>sheet roof &<br>compound wall | 737523 |
| 15 | | శ్రీమతి మన్నే హేమ<br>భర్త: శ్రీ వేములపల్లి శ్రీధర్ | AC Sheet Roof | 85457 |
| 16 | | శ్రీ నోలా దుర్గా రావు | AC sheet roof &<br>compound wall | 215592 |
| 17 | | 1) చలసాని సాంబశివరావు<br>తండ్రి:బసవయ్య<br>2)శ్రీమతి ఉప్పల రమ<br>భర్త: వెంకటేశ్వరరావు<br>3) శ్రీ లింగం దుర్గా ప్రసాదు<br>తండ్రి: వెంకట రామయ్య | AC sheet roof &<br>compound wall | 202502 |
| 18 | 54-2/1-5C/3 | వెలగపూడి మౌనిక | AC sheet roof &<br>compound wall | 120420 |
| 19 | 54-1-72C | పి.విజయ లక్ష్మి | AC sheet roof &<br>compound wall | 78159 |
| 20 | 54-1-72C | పి. నాగమణి | AC sheet roof | 189029 |
| 21 | 48-13-1/4B | చిలంకుర్తి సుజాత | AC sheet roof &<br>compound wall | 356164 |
| 22 | 48-13-3/C | శ్రీమతి జాస్తి విజయ లక్ష్మి<br>భర్త: కమలాకర్ | RCC roof, AC<br>sheet roof, &<br>compound wall | 252519 |
| 23 | 48-13-1/3 | శ్రీమతి తుమ్మల దుర్గా రాణి<br>భర్త: వేణు గోపాల రావు | RCC roof, AC<br>sheet roof, &<br>compound wall | 478029 |
| 24 | 48-13-45 | శ్రీ కొండిశెట్టి రత్న శేఖర్<br>తండ్రి: సత్యనారాయణ | RCC roof, AC<br>sheet roof, &<br>compound wall | 834341 |

| | | | | |
|---|---|---|---|---|
| 25 | 48-13-1/4 | శ్రీమతి చలసాని జ్ఞాన ప్రసన్న భర్త.వెంకటేశ్వరరావు | AC sheet roof & compound wall | 493269 |
| | | **మొత్తము రూపాయలలో** | | **6968947** |

కావున, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్&బి) విజయవాడ వారు తెలియజేసిన ప్రకారము 25 నిర్మాణములకు మొత్తము నష్ట పరిహారము (స్ట్రక్చరల్ కాంపెన్సేషన్) రూ.69,68,947/-లుపై స్టేట్మెంటు నందు తెలిపిన గృహ యజమానులకు చెల్లించవలసి యున్నది. ది.03-06-2019న గల ఉత్తర్వుల ప్రకారము రోడ్డు ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకొని కౌన్సిల్ వారి ముందస్తు అనుమతికి లోబడి యజమానుల వద్ద నుండి బ్యాంకు ఎకౌంటు నెంబర్లు, పాన్ కార్డులు, ఆధార కార్డులు సమర్పించిన 11 మంది యజమానులకు రూ.34,55,062/-లు చెల్లించుట జరిగినది. పై డాక్యుమెంట్స్ సమర్పించిన తదుపరి మిగిలిన 14 మందికి కూడా రూ.35,13,885/-లు చెల్లించుటకు అనగా మొత్తము స్ట్రక్చరల్ కాంపెన్సేషన్ రూ.69,68,947/-లు చెల్లించు విషయమై ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై (రూడి పరచుటకు) చేయవలసినదిగా కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది.

(ఆర్.జి2-141455/2016)

2/31- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని చిన్న చిన్న వీధులలో UGD లైన్స్ క్లీన్ చేయుటకు 2000 లీటర్ల కెపాసిటీ కలిగిన సక్షన్ కం జెట్టింగ్ వాహనములు 3, చెత్త సేకరణ నిమిత్తము జటాయు లిట్టర్ కలెక్షన్ వాహనములు 2 మరియు UGD మెయిన్ లైన్స్ క్లీన్ చేయుటకు 6000 లీటర్ల కెపాసిటీ కలిగిన సక్షన్ కం జెట్టింగ్ వాహనము 1 లను కృష్ణా డిస్ట్రిక్ట్ యస్.సి యస్.సి. సొసైటీ లిమిటెడ్ (SC Corporation) వారు సఫాయి కర్మచారి గ్రూపులకు NSKFDC ద్వారా మంజూరు చేసి వాటిని అద్దె ప్రాతిపదికన వినియోగించుటకు ట్రై పార్టీ ఒడంబడిక చేసుకొనడమైనది. సదరు ఒడంబడిక నందు వాహనములకు చెల్లించుటకు నిర్ణయించిన నెలవారీ అద్దెను పెంచుతూ మరియు సదరు వాహనములకు అవసరమైన ఇంధనమును విజయవాడ నగరపాలక సంస్థ భరిస్తూ ఈ క్రింది తెలిపిన పద్దులలో చెల్లించుటకు అంగీకరించడమైనది.

| Sl.No. | Name of the Head | Jatayu Litter Collection Machine | Suction cum jetting machine (2000 Lts. capacity) | Suction cum jetting machine (6000 Lts. capacity) |
|---|---|---|---|---|
| 1 | EMI | 30,000/- | 50,000/- | 64,000/- |
| 2 | Salaries | 45,000/- (15000 x 3) | 45,000/- (15000 x 3) | 60,000/- (15000x4) |
| 3 | Maintenance | 5,000/- | 5,000/- | 5,000/- |
| 4 | Margin | 5,000/- | 5,000/- | 5,000/- |
| | **Total** | **85,000/-** | **1,05,000/-** | **1,34,000/-** |

వాహనములకు సంబంధించిన అద్దె నుండి నెలవారీ వాయిదాలు SC Corporation వారికి చెల్లించగా మిగిలిన మొత్తమును లబ్దిదారుల గ్రూపులకు చెల్లించుటకు అందులో మార్జిన్ క్రింద చూపిన మొత్తము ఖర్చు చేయకుండా పెద్ద పెద్ద రిపేర్లు వచ్చినప్పుడు అందు నుండి ఖర్చు చేయవలయును.

కావున 6 వాహనములను ఈ దిగువ తెలిపిన లబ్దిదారుల నుండి NSKFDC పధకము క్రింద సంవత్సరమునకు ఒకసారి కౌన్సిల్ వారి ఆమోదముతో 5 సంవత్సరముల కాలము పాటు అద్దె ప్రాతిపదికన తీసుకొనుటకు మరియు మొదటి సంవత్సరమునకు లబ్దిదారులకు చెల్లించవలసిన మొత్తము ఈ విధముగా ఉన్నది.

| Sl. No. | Name of the Safai Karmachari Group | Type of Vehicle | Monthly Hire charges | Period | Total Amount |
|---|---|---|---|---|---|
| 1 | Amrutha Varshini | Suction cum jetting machine (2000 Lts. capacity) | 1,05,000/- | 12 months | 12,60,000/- |
| 2 | Damini | Suction cum jetting machine (2000 Lts. capacity) | 1,05,000/- | 12 months | 12,60,000/- |
| 3 | Kavyasri | Suction cum jetting machine (2000 Lts. capacity) | 1,05,000/- | 12 months | 12,60,000/- |
| 4 | Mother Therisa | Jatayu Litter Collection | 85,000/- | 12 months | 10,20,000/- |
| 5 | Ambedkar | Jatayu Litter Collection | 85,000/- | 12 months | 10,20,000/- |
| 6 | V.Suresh & others | Suction cum jetting machine (6000 Lts. capacity) | 1,34,000/- | 12 months | 16,08,000/- |

కావున పై తెలిపిన లబ్దిదారుల గ్రూపుల నుండి వాహనములను అద్దె ప్రాతిపదినకన 5 సం.ల కాలమునకు తీసుకొనుటకు మరియు మొదటి సంవత్సరమునకు అద్దె క్రింద రూ.74,28,000/-లు చెల్లించుటకు అందు నెలవారీ వాయిదాల క్రింద రూ.17,28,000/-లు SC కార్పోరేషన్ వారికి చెల్లించుటకు మిగిలిన మొత్తము లబ్దిదారులకు చెల్లించుటకు గాను అయ్యే మొత్తము ఖర్చును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు మరియు వాహనములకు అవసరమైన ఇంధనము ఖర్చును విజయవాడ నగరపాలక సంస్థ నుండి ఇచ్చుటకుగాను వ్రాసిన ఆఫీసు సూచన కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.U1-130424/17)

3/32- విజయవాడ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగమునకు ప్రస్తుతము పని చేయుచున్న సిబ్బందితో టౌన్ ప్లానింగ్ కార్యకలాపాలు నిర్వహించుట కష్టతరముగా ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన G.O.Ms.No.218 MA&UD, dt.15-6-2011 నందు

జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థకు ఈ దిగువ తెలిపిన విధముగా అదనపు పోస్టుల మంజూరు కొరకు కౌన్సిల్ వారి ముందుంచగా ది.03-11-2018 గల కౌన్సిల్ వారి తీర్మానము నెం.417 నందు ఈ దిగువ చూపిన టేబులు నందు పొందుపరచిన ప్రకారము పోస్టులు మంజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వము వారిని కోరుతూ తీర్మానించినారు. మరియు ఖాళీగా ఉన్న TPBO ల స్థానములో మే నెల 2018 సంవత్సరములో విధులలో చేరిన ఐదుగురు TPO లకు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి జీతములు చెల్లించుటకు ఆమోదము తెలిపినారు.

| క్రమ సంఖ్య | కేడర్ | ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము ఉండవలసిన పోస్టులు | నగరపాలక సంస్థకు మంజూరు అయిన పోస్టులు | పని చేస్తున్న వారి సంఖ్య | అదనముగా మంజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వమునకు సిఫార్సు చేసిన పోస్టుల సంఖ్య |
|---|---|---|---|---|---|
| 1 | చీఫ్ సిటీ ప్లానర్ | 1 | 0 | 0 | 1 |
| 2 | సిటీ ప్లానర్ | 2 | 1 | 1 | 1 |
| 3 | డిప్యూటి సిటీ ప్లానర్ | 4 | 0 | 0 | 4 |
| 4 | అసిస్టెంట్ సిటీ ప్లానర్ | 8 | 2 | 2 | 6 |
| 5 | టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు | 17 | 3 | 3 | 14 |
| 6 | టి.పి.బి.ఓ లు | 26 | 12 | 1 | 14 |
| 7 | ట్రేసర్ | 5 | 1 | 1 | 4 |
| 8 | టౌన్ సర్వేయర్ | 4 | 1 | 1 | 3 |
| 9 | క్యాడ్ / జి.ఐ.ఎస్/ ఆపరేటర్స్ | 4 | 1 | 1 కాంట్రాక్టు పద్ధతిపై పని చేయుచున్నారు. | 3 |

పైన పేర్కొన్న పరిస్థితుల దృష్ట్యా సిబ్బంది కొరత ఉన్నందున CRDA నుంచి అదనముగా ఇద్దరు ACP కేడర్ అధికారులను విజయవాడ నగరపాలక సంస్థకు Deputation basis మీద బదిలీ చేయవలసినదిగా ఈ ఆఫీసు లేఖ నెం.G2-138437/18, తేది.10-07-2019, సెక్రెటరీ టు గవర్నమెంట్ MA&UD డిపార్టుమెంటు వారిని కోరటమైనది.

ది.12-09-2019న గల Rc.No.MAU61-OPESO TRNS (RELF)/2/2019 OM Part (1) ఉత్తర్వుల యందు శ్రీ ఎ.అజయ్ కుమార్, జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్ గారిని విజయవాడ నగరపాలక సంస్థకు డిప్యూటేషన్ పై ఒక సంవత్సరము పని చేయుటకు పంపియున్నారు.

గతములో మంజూరు చేయబడిన 12 TPBO పోస్టులకు గాను ఒక్కరే TPBO పని చేయుచున్నారు. TPBO ల కొరత వలన టౌన్ ప్లానింగ్ కార్యక్రమాలు నిర్వహించుటలో ఉన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని డైరెక్టర్, టౌన్ & కంట్రీ ప్లానింగ్ వారు ముగ్గురు TPO లను జూలై నెల 2019 సంవత్సరమున మరియు ఒక DCP ని జూలై నెల 2019 సంవత్సరమున విజయవాడ నగరపాలక సంస్థ యందు పని చేయుటకు నియమించినారు. ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ సిబ్బంది వేతనములు 010 పద్దు క్రింద ట్రెజరీ ద్వారా చెల్లించబడుచున్నవి. పై పోస్టులకు మంజూరు లేనందువలన 010 పద్దు క్రింద జీతములు చెల్లించుటకు వీలు లేదని ట్రెజరీ అధికారులు తెలిపియున్నారు.

పై సిబ్బంది లేని యెడల టౌన్ ప్లానింగ్ కార్యక్రమములు అనగా ఆక్రమణల తొలగింపు / అనధికార నిర్మాణాల నియంత్రణ, నగరాభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశములను చేపట్టుటకు అంతరాయము కలుగును.

కావున మొత్తము 8 మంది TPO లు ఒక DCP మరియు డిప్యూటేషన్ పై CRDA నుండి విజయవాడ నగరపాలక సంస్థ నందు నియమించబడిన అధికారుల జీతములను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరటమైనది.

(Rc.G2-138437/18)

4/33- విజయవాడ నగరపాలక సంస్థ నందు ఇండ్ల నుండి మరియు వివిధ రైతు బజార్ల నుండి ఉత్పన్నమగుచున్న తడి చెత్త నుండి MSW రూల్స్ ప్రకారము ఎరువును తయారు చేయుటకు గాను విండ్రో, కంపోస్టింగ్ టెక్నాలజీ యంత్రాల ఆధారంగా 150 టిపిడి కెపాసిటీ మునిసిపల్ సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సౌకర్యం యొక్క రూపకల్పన, నిర్మించడం, వ్యవస్థాపించడం మరియు 5 సంవత్సరములు నిర్వహణ కొరకు RFP (రిక్వెస్ట్ ఫర్ ప్రపోసల్) పద్దతిపై ది.25-10-2018న పేపర్ ప్రకటన పిలవడం జరిగినది.

తదుపరి సదరు పని చేయుటకు RFP (రిక్వెస్ట్ ఫర్ ప్రపోసల్) పద్దతిపై పేపర్ ప్రకటన పిలువగా తక్కువ టెండరుదారుడైన M/s.Excel Sports International, Indore వారు తడి చెత్త వ్యర్థములను ఎరువును తయారు చేయుటకు గాను విండ్రో, కంపోస్టింగ్ టెక్నాలజీ యంత్రాల ఆధారంగా 150 టిపిడి కెపాసిటీ మునిసిపల్ సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సౌకర్యం యొక్క రూపకల్పన, నిర్మించడం, వ్యవస్థాపించడం కొరకు రూ.161.66 లక్షల (GSTతో కలిపి) మరియు 5 సంవత్సరములు నిర్వహణ కొరకు రూ.833.74 లక్షల రేటును కోట్ చేసినారు.

అప్పటి కమీషనర్ గారి ఆదేశముల ప్రకారము వ్యవస్థాపన కొరకు ది.27-11-2018 Letter of Acceptance (LOA) ఇచ్చుచూ MD, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ (SAC) వారికి పరిపాలన ఆమోదము కొరకు మరియు నిధులు విడుదల కొరకు లేఖ వ్రాయడమైనది.

తదుపరి M/s.Excel Sports International, Indore వారు తడి చెత్త వ్యర్ధములను ఎరువును తయారు చేయుటకు గాను విండ్రో, కంపోస్టింగ్ టెక్నాలజీ యంత్రాల ఆధారంగా 150 టిపిడి కెపాసిటీ మునిసిపల్ సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సౌకర్యం యొక్క రూపకల్పన, నిర్మించడం, వ్యవస్థాపించడం జరిగినది మరియు యంత్రాల ద్వారా పని జరుగుచున్నది.

అందుపై అప్పటి కమీషనర్ గారి ఆదేశముల ప్రకారము చేపట్టిన చర్యలను ర్యాటిఫై చేయుచూ, SAC ఫండ్స్ రానందున రూ.161.66 లక్షల మున్సిపల్ సాధారణ నిధుల నుండి వ్యయము చేయుటకు ఆమోదము కోరుతూ వ్రాసిన ప్రియంబుల్ కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(ఆర్.సి. సిఇ – 138376/2018)

5/34- డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ వారు ఈ క్రింది తెలిపిన సిబ్బందిని విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయము నందు పనిచేయుటకు గాను బదిలీ చేసి యున్నారు. అందు డిప్యూటీ సిటీ ప్లానర్ (డిప్యూటీ డైరెక్టర్) మరియు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పోస్టులు శాంక్షన్ కాబడి యుండలేదు.

| క్రమ సంఖ్య | హోదా | ఉత్తర్వుల నెంబరు | వి.యం.సి.కి బదిలీ అయిన వారి సంఖ్య | వి.యం.సి. లో శాంక్షన్ పోస్టుల వివరములు | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1 | సిటీ ప్లానర్ (జాయింట్ డైరెక్టర్) | -- | -- | 1 | ఇదివరకే పని చేయుచున్నారు. |
| 2 | డిప్యూటీ సిటీ ప్లానర్ (డిప్యూటీ డైరెక్టర్) | Procdgs. No. Roc No. 3439/2019/M1-32, Dt.10-07-2019 | 1 | లేవు | శాంక్షన్ పోస్టుల ఉత్తర్వులు కావలసి యున్నది. |
| 3 | అసిస్టెంట్ సిటీ ప్లానర్ | G.O.Rt.No.524, Dt.22-08-2019 of MA & UD (CRDA-2) Dept. | 1 | 2 | 2 ఇదివరకే పని చేయుచున్నారు. కొత్తగా ఒక్కరు వచ్చియున్నారు. |
| 2 | టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు | 1) Proceedings Roc.No.3266/2017/M2-9, dt.08-05-2018<br>2) Proceedings Roc.No.3266/2017/M2-42, dt.08-05-2018<br>3) Proceedings Roc.No.3266/2017/M2-34, dt.08-05-2018<br>4) Proceedings Roc. No.3266/2017/M2-25, Dt.08- | 8 | Nil | ది.31-03-19 వరకు అందరు సిబ్బందికి జీత భత్యములు వి.యం.సి. జనరల్ ఫండ్స్ నుండి చెల్లించినందున వరుస నెం.1-5 వారికి కూడా జనరల్ ఫండ్ నుండి చెల్లించుట జరిగినది. |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | 05-2018<br>5) Proceedings Roc. No.3266/2017/M2, Dt.03-12-2018<br>6) Proceedings Roc. No.3439/2019/M4-TPO-14, Dt.10-07-2019<br>7) Proceedings Roc. No.3439/2019/M4-TPO-1, Dt.10-07-2019.<br>8) Procdgs. No. Roc. No.3439/2019/M4-TPO-32, Dt.10-07-2019. | | | |
| 3 | టౌన్ ప్లానింగ్ సూపరువైజర్ | -- | 3 | 3 | ఇదివరకే పని చేయుచున్నారు. |
| 4 | టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్ | -- | Nil | 12 | 11 పోస్టులు ఖాళీగా ఉన్నవి. మరియు ఒక్కరు పని చేయుచున్నారు. |

గతములో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు (టి.పి.ఓ) వారిని విధులకు అనుమతించుచూ శాంక్షన్ కాబడిన 12 టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్ (టి.పి.బి.ఓ) పోస్టుల నందు చూపుచూ వారి జీతభత్యములను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి మార్చి, 2019 వరకు ఇచ్చుట జరిగినది. ఆ విధముగా అనుమతి కోరుచూ ప్రభుత్వము వారికి ది.28-07-2018న C1-115120/2018 ; E.No.412725 లేఖ వ్రాయుట జరిగినది. దరిమిలా విధులలో చేరిన వారితో కలిపి మొత్తము 8 మంది టి.పి.ఓ లు, 1 అసిస్టెంట్ సిటీ ప్లానర్ మరియు 1 డిప్యూటీ సిటీ ప్లానర్ (డిప్యూటీ డైరెక్టర్) అయినారు.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ నందలి అందరు సిబ్బందికి ది.01-04-2019 నుండి 010 పద్దు క్రింద జీతభత్యములు ట్రెజరీ ద్వారా చెల్లించుటకు ప్రభుత్వము వారి ఉత్తర్వులు ఇచ్చియున్నందున పై పట్టిక నందు తెలిపిన 8 మంది టి.పి.ఓ లు, 1 అసిస్టెంట్ సిటీ ప్లానర్ మరియు 1 డిప్యూటీ సిటీ ప్లానర్ (డిప్యూటీ డైరెక్టర్) లకు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి జీత భత్యములు చెల్లించుటకు అవకాశము లేదు. ట్రెజరీ నుండి 010 పద్దు క్రింద జీత భత్యములు చెల్లించుటకు గాను cadre strength నిర్ణయించుటకు గాను ప్రభుత్వము నుండి 8 మంది టి.పి.ఓ లు, 1 అసిస్టెంట్ సిటీ ప్లానర్ (డిప్యూటీ డైరెక్టర్) వారికి శాంక్షన్ ఉత్తర్వులు కావలసియున్నది.

కావున, 1 డిప్యూటీ సిటీ ప్లానర్ (డిప్యూటీ డైరెక్టర్), 1 అసిస్టెంట్ సిటీ ప్లానర్ మరియు 8 మంది టి.పి.ఓ. లు వారికి ది.01-04-2019 నుండి ట్రెజరీ ద్వారా జీత భత్యములు చెల్లించుటకు గాను ప్రభుత్వము వారిని కోరుటకు మరియు సదరు శాంక్షన్ ఉత్తర్వులు వచ్చు

వరకు వారికి జీత భత్యములు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు గాను కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(C1-115120-18 ; E.No.412725)

6/35- విజయవాడ నగరపాలక సంస్థ 3 సర్కిల్ ఆఫీసులకు ముగ్గురు జోనల్ కమీషనర్లను ప్రభుత్వము వారు 1) జి.ఓ.ఆర్.టి.నెం.453, తేది.10-07-2019 మరియు 2) జి.ఓ.ఆర్.టి.నెం.568, తేది.11-09-2019 ఉత్తర్వుల ప్రకారము నియమించుట జరిగినది. జి.ఓ. నెం.81, MA&UD (D2) డిపార్టుమెంటు, తేది.15-02-2019 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థలో పని చేయు సిబ్బందికి ట్రెజరీ నుండి 010 పద్దు ద్వారా ది.01-04-2019 నుండి జీత భత్యములు చెల్లించుటకు ప్రభుత్వము వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

ప్రభుత్వము వారి ఉత్తర్వుల ననుసరించి విజయవాడ నగరపాలక సంస్థ నందు పని చేయుచున్న 3 జోనల్ కమీషనర్లకు పోస్టులు శాంక్షన్ కానందువలన జోనల్ కమీషనర్లకు 010 పద్దు ద్వారా ట్రెజరీ నుండి జీత భత్యములు చెల్లించుట సాధ్యపడని కారణముగా, సదరు 3 జోనల్ కమీషనర్ల పోస్టులను తక్షణమే మంజూరు చేయవలసినదిగా కోరుతూ ప్రభుత్వము వారికి లేఖ వ్రాయుటకునూ, మరియు సదరు జోనల్ కమీషనర్ల పోస్టులు ప్రభుత్వము వారిచే మంజూరు కాబడే లోపు, ప్రస్తుతము పని చేయుచున్న 3 జోనల్ కమీషనర్ల జీత భత్యములు నిమిత్తము షుమారుగా సంవత్సరమునకు రూ.35.65 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ పద్దు నుండి చెల్లించుటకునూ, కౌన్సిల్ వారి ఆమోదము కోరుతూ వ్రాయబడిన ఆఫీసు వారి ప్రతిపాదనను చదవడమైనది.

(C1-141640/18 ; E.No.690619)

7/36- విజయవాడ నగరపాలక సంస్థ నగరములో గల డివిజన్ల నుండి Compressed natural gas (CNG) వాహనాలను వినియోగించుకొని తడి మరియు పొడి చెత్తను సేకరించి మరియు సేకరించిన చెత్తను ట్రాన్స్ఫర్ స్టేషన్ లకు తరలించవలెనని అధికారులు ఆదేశాలను జారీ చేసినారు.

నగరములో వివిధ డివిజన్లలో గల ప్రతి గృహము నుండి స్వయముగా తడి పొడి చెత్తను సేకరించే పుష్ కార్ట్ లకు బదులుగా CNG వాహనాలను ఉపయోగించి నేరుగా ఆ డివిజన్లలో అందుబాటులో ఉన్న చిన్న కాంపాక్టర్ వాహనముల లోనికి తరలించుటకు, ఈ రకమైన CNG వాహనాలను ఉపయోగించుట వలన నగరములో వాయు కాలుష్యమును నివారించవచ్చును మరియు CNG వాహనాలను పైన తెలిపిన విధముగా చెత్తను సేకరించుట వలన సిబ్బందిని తగ్గించుకొని ఆ సిబ్బందిని మరియొక విధులకు ఉపయోగించుకోవచ్చును.

కావున అధికారుల ఆదేశాలను అనుసరించి ఆథరైజ్డ్ డీలర్ ద్వారా CNG 3 Cum సామర్థ్యం గల closed box tipper / Autos (1వ డివిజన్ నుండి 27వ డివిజన్ కు) కొనుగోలుకై కొటేషన్ తీసుకొని విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల డివిజన్ల నుండి చెత్త సేకరించుటకు ఒక్కొక్క వాహనానికి రూ.6.60 లక్షల (GSTతో కలిపి) చొప్పున మొత్తము 27 నెంబర్లు CNG 3 Cum సామర్థ్యం గల closed box tipper / Autos కొనుగోలు

చేయుటకు అంచనాలను తయారు చేయగా రూ.1,99,60,000/- (అన్ని టాక్స్ లు కలిపి) వచ్చియున్నది.

కావున 27 నెంబర్లు CNG 3 Cum సామర్ధ్యం గల closed box tipper / Autos కొనుగోలుకై అంచనాలను జనరల్ ఫండ్స్ నిధుల నుండి రూ.199.60 లక్షలు పరిపాలనా ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ మరియు “e” ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్ .సి. వి1-133731/19)

8/37- మచిలీపట్నం పురపాలక సంఘం పరిధిలోని మునిసిపల్ ఉన్నత పాఠశాల, రుస్తుంబాద, మచిలీపట్నం పురపాలక సంఘం నందు సెకండరీ గ్రేడు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న శ్రీమతి పి.జాన్సీరాణి గారు డి.యస్.సి-2014 నందు నియమించబడి 01.06.2016న మచిలీపట్నం పురపాలక సంఘం నందు జాయిన్ అయినారు. వీరి భర్త అయిన శ్రీ.ఎ మల్లిఖార్జున రావు విజయవాడ 1 టౌన్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా పని చేయుచున్నారని, వీరికి ఇద్దరు చిన్నపిల్లలు అయివున్నందున పరస్పర బదిలీపై విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని రాజీవ్ గాంధీ యం.సి ఎలిమెంటరీ స్కూలు, రాజీవ్ నగర్ నందు సెకండరీ గ్రేడు ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న శ్రీమతి ఆర్. నాగ అనిత మచిలీపట్నం వెళ్ళుటకు అంగీకారము తెలియజేసినందున తనను విజయవాడ నగరపాలక సంస్థ నుండి మచిలీపట్నం పురపాలక సంఘమునకు పరస్పర బదిలీపై వెళ్ళుటకు అనుమతి కల్పించవలసినదిగా కోరియున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని రాజీవ్ గాంధీ యం.సి ఎలిమెంటరీ స్కూలు, రాజీవ్ నగర్ నందు సెకండరీ గ్రేడు ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న శ్రీమతి. ఆర్. నాగ అనిత వారి స్థానములో మచిలీపట్నం పురపాలక సంఘం నందు ప్రస్తుతం సెకండరీ గ్రేడు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న శ్రీమతి పి.జాన్సీరాణి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని రాజీవ్ గాంధీ యం.సి ఎలిమెంటరీ స్కూలు, రాజీవ్ నగర్ నందు సెకండరీ గ్రేడు ఉపాధ్యాయురాలిగా పరస్పర బదిలీ కోరియున్నారు.

కావున సదరు విషయమై అర్జీదారులకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికేట్ జారీచేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(Rc.K2-127701/19)

9/38- విజయవాడ నగరములో భవనముల ముందు గల మురుగు కాలువలను రోడ్లను ఆక్రమించి మెట్లు మరియు ర్యాంపులను అనధికారముగా నిర్మించుచున్నారు. అందువలన మురుగు నీటి పారుదలకు అంతరాయము కలిగి నీరు రోడ్ల మీదకి రావటము వలన రోడ్లు దెబ్బతినుట, ప్రజలకు తీవ్ర అసౌకర్యము కలుగుట మాత్రమే కాక దోమలు పెరుగుదలకు ఆస్కారము కలిగి ప్రజారోగ్య సమస్యలు తలెత్తుచున్నవి.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించే నగరపాలక సంస్థ చట్టం 1955 సెక్షన్ 402 (1) & (2) ప్రకారము అట్లు అనధికారికముగా చేసిన నిర్మాణముల యజమానులపై రూ.5,000/-లు జరిమానా విధించుట లేక ఒక నెల వరకు జైలు శిక్ష విధించవచ్చును. మరియు రెండూ అమలుపరచ వచ్చును. కావున అనధికారికముగా నిర్మించిన మెట్లు / ర్యాంపులు ఇతరత్రా ఆక్రమణల విషయమై పైన తెలియజేయబడిన చట్టములోని నియమముల ప్రకారము చర్యలు తీసికొనవలసి యున్నది.

విజయవాడ నగరపాలక సంస్థ అనధికార నిర్మాణాలు / ర్యాంపులు / మెట్లు తొలగించుటకుగాను భారీ ఎత్తున పనివారలను మరియు సిబ్బందిని వినియోగించుట మాత్రమే కాక భారీ వ్యయము కూడా పెచ్చించుట జరుగుచున్నది. కావున అనధికార నిర్మాణాలు / ర్యాంపులు / మెట్లు తొలగించునపుడు ఈ దిగువ చూపిన SSR 2018-2019 రేట్ల ప్రకారము ఆక్రమణదారుని నుండి వసూలు చేయవలసి యున్నది.

| *క్రమ సంఖ్య* | *పని పేరు* | *పరిమాణము* | *రేటు* |
|---|---|---|---|
| 1 | సిమెంట్ కాంక్రీట్ / ర్యాంపులు / మెట్లు తొలగించుటకు | 1.00 క్యూబిక్ మీటరుకు | రూ.1285.98 |
| 2 | RCC భవనములు తొలగించుటకు | 1.00 క్యూబిక్ మీటరుకు | రూ.1953.98 |
| 3 | బ్రిక్ వర్క్ / స్టోన్ మెషినరి భవనములు తొలగించుటకు | 1.00 క్యూబిక్ మీటరుకు | రూ.383.42 |
| 4 | తొలగించిన భవన నిర్మాణాల మెటీరియల్స్ ను తరలించుటకు వసూలు చేయవలసిన రవాణా చార్జీలు, ఇతరములు | | |
| (a) | 1 కిలో మీటరు వరకు | ఒక కిలో మీటరుకు | రూ.32.40 |
| (b) | 2 కిలో మీటర్ల వరకు | ఒక కిలో మీటరుకు | రూ.45.30 |
| (c) | 3 కిలో మీటర్ల వరకు | ఒక కిలో మీటరుకు | రూ.60.50 |
| (d) | 4 కిలో మీటర్ల వరకు | ఒక కిలో మీటరుకు | రూ.73.40 |
| (e) | 5 కిలో మీటర్ల వరకు | ఒక కిలో మీటరుకు | రూ.86.40 |

అనధికారికముగా నిర్మించిన ర్యాంపులు మరియు మెట్లు విషయమై నగరపాలక సంస్థ చట్టములోని సెక్షన్ 402 (1) & (2) ప్రకారము రూ.5,000/- జరిమానాను వసూలు చేయుటకు మరియు వారిపై కోర్టుల యందు కేసులను వేయుటకు మరియు సదరు అనధికార నిర్మాణాలు విజయవాడ నగరపాలక సంస్థ వారిచే తొలగించినపుడు పై పట్టికలో చూపిన విధముగా ఛార్జీలు వసూలు చేయుటకు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.G1-135085/2017)

10/39- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి సర్క్యులర్ నెం.20026/178/2019/A1 తేది: 05.10.2019 నందు వార్డు సచివాలయములకు ఆఫీసు ఫర్నిచర్ ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించియున్నారు. ఒక వార్డు సచివాలయమునకు 13 కుర్చీలు, 10 మంది పని చేయుటకు వీలుగా వర్క్ స్టేషన్, హెల్ప్ డెస్కు మరియు 9 మంది ప్రజల కొరకు కుర్చీలు ఏర్పాటు చేయుటకు అంచనాలు తయారు చేయటమైనది.

సర్కిల్-1 పరిధి లో గల 82 వార్డు సచివాలయములకు ఫర్నిచర్ ఏర్పాటు చేయుటకు లోకల్ కొటేషన్ ద్వారా సేకరించిన ధరలతో ఫర్నిచర్ ఏర్పాటు చేయుటకు ఈ క్రింది అంచనాలు తయారు చేయడమైనది.

| వరుస నెం. | పని పేరు | అంచనా విలువ (రూ. లక్షలలో) |
|---|---|---|
| 1 | విజయవాడ పశ్చిమ నియోజక వర్గ గ్రామ సచివాలయములకు చైర్లు, గ్రీవెన్స్ టేబుళ్ళు, విజిటర్ చైర్లు కొనుగోలు చేసి సరఫరా చేయుటకు. | 81.44 |

పైన ఉదహరించిన సర్క్యులర్ ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము వారిచే నిధులు విడుదల చేయబడునని తెలియజేసినారు కావున, పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారికి ప్రియాంబులు సమర్పించడమైనది.

(ఆర్.సి.ఇ6-136678/2019)

11/40- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి సర్క్యులర్ నెం.20026/178/2019/A1 తేది: 05.10.2019 నందు వార్డు సచివాలయములకు ఆఫీసు ఫర్నిచర్ ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించియున్నారు. ఒక వార్డు సచివాలయమునకు 13 కుర్చీలు, 10 మంది పని చేయుటకు వీలుగా వర్క్ స్టేషన్, హెల్ప్ డెస్కు మరియు 9 మంది ప్రజల కొరకు కుర్చీలు ఏర్పాటు చేయుటకు అంచనాలు తయారు చేయటమైనది.

సర్కిల్-1 పరిధి లో గల 82 వార్డు సచివాలయములకు ఫర్నిచర్ ఏర్పాటు చేయుటకు లోకల్ కొటేషన్ ద్వారా సేకరించిన ధరలతో ఫర్నిచర్ ఏర్పాటు చేయుటకు ఈ క్రింది అంచనాలు తయారు చేయడమైనది.

| వరుస నెం. | పని పేరు | అంచనా విలువ (రూ. లక్షలలో) |
|---|---|---|
| 1 | విజయవాడ పశ్చిమ నియోజక వర్గ గ్రామ సచివాలయములకు టేబుల్ డెస్కులు మరియు లాకర్లను కొనుగోలు చేసి సరఫరా చేయుటకు. | 104.85 |

పైన ఉదహరించిన సర్క్యులర్ ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము వారిచే నిధులు విడుదల చేయబడునని తెలియజేసినారు కావున, పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారికి ప్రియాంబులు సమర్పించడమైనది.

(ఆర్.సి.ఇ6-136292/2019)

12/41- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి సర్క్యులర్ నెం.20026/178/2019/A1 తేది: 05.10.2019 నందు వార్డు సచివాలయము ఆఫీసు ఫర్నిచర్ ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించియున్నారు. ఒక వార్డు సచివాలయమునకు 13 కుర్చీలు, 10 మంది పని చేయుటకు వీలుగా వర్క్ స్టేషన్ మరియు 9 మంది సందర్శకుల కొరకు కుర్చీలు ఏర్పాటు చేయుటకు అంచనాలు తయారు చేయటమైనది.

సర్కిల్-2 పరిధి లో గల 99 వార్డు సచివాలయములకు ఫర్నిచర్ ఏర్పాటు చేయుటకు లోకల్ కొటేషన్ ద్వారా సేకరించిన ధరలతో ఫర్నిచర్ ఏర్పాటు చేయుటకు ఈ క్రింది అంచనాలు తయారు చేయడమైనది.

| వరుస నెం. | పని పేరు | అంచనా విలువ (రూ. లక్షలలో) |
|---|---|---|
| 1 | విజయవాడ మధ్య నియోజక వర్గ వార్డు సచివాలయ సిబ్బంది మరియు సందర్శకుల కొరకు కుర్చీలు సరఫరా చేయుటకు. | 83.38 |

పైన ఉదహరించిన సర్క్యులర్ ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము వారిచే నిధులు విడుదల చేయబడునని తెలియజేసినారు కావున, పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారికి ప్రియాంబులు సమర్పించడమైనది.

(Rc.E11-136668/2019)

13/42- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి సర్క్యులర్ నెం.20026/178/2019/A1 తేది: 05.10.2019 నందు వార్డు సచివాలయములకు ఆఫీసు ఫర్నిచర్ ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించియున్నారు. ఒక గ్రామ సచివాలయమునకు 13 కుర్చీలు, 10 మంది పని చేయుటకు వీలుగా వర్క్ స్టేషన్, హెల్ప్ డెస్కు కొరకు టేబుల్స్ మరియు లాకర్స్ ఏర్పాటు చేయుటకు అంచనాలు తయారు చేయటమైనది.

సర్కిల్-2 పరిధి లో గల 99 వార్డు సచివాలయములకు ఫర్నిచర్ ఏర్పాటు చేయుటకు లోకల్ కొటేషన్ ద్వారా సేకరించిన ధరలతో ఫర్నిచర్ ఏర్పాటు చేయుటకు ఈ క్రింది అంచనాలు తయారు చేయడమైనది.

| వరుస సెం. | పని పేరు | అంచనా విలువ (రూ. లక్షలలో) |
|---|---|---|
| 1 | విజయవాడ మధ్య నియోజక వర్గ వార్డు సచివాలయములకు 10 మంది పనిచేయుటకు వీలుగా వర్క్ స్టేషన్ మరియు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయుటకు టేబుల్స్ మరియు లాకర్లను సరఫరా చేయుటకు. | 141.18 |

పైన ఉదహరించిన సర్క్యులర్ ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము వారిచే నిధులు విడుదల చేయబడునని తెలియజేసినారు కావున, పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారికి వ్రాసిన ప్రియాంబులు ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.E11-136670/2019)

14/43- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి సర్క్యులర్ నెం.20026/178/2019/A1 తేది: 05.10.2019 నందు వార్డు సచివాలయములకు ఆఫీసు ఫర్నిచర్ ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించియున్నారు. ఒక వార్డు సచివాలయమునకు 13 కుర్చీలు, 10 మంది పని చేయుటకు వీలుగా వర్క్ స్టేషన్, హెల్ప్ డెస్కు మరియు 9 మంది ప్రజల కొరకు కుర్చీలు ఏర్పాటు చేయుటకు అంచనాలు తయారు చేయటమైనది.

సర్కిల్-3 పరిధిలో గల 85 వార్డు సచివాలయములకు ఫర్నిచర్ ఏర్పాటు చేయుటకు లోకల్ కొటేషన్ ద్వారా సేకరించిన ధరలతో ఫర్నిచర్ ఏర్పాటు చేయుటకు అంచనాలు రూ.193.32 లక్షలు (అక్షరాల రూ. ఒక కోటి తొంబై మూడు లక్షల ముప్పై రెండు వేలు) తయారు చేయడమైనది. పైనుదహరించిన సర్క్యులర్ ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము వారిచే నిధులు విడుదల చేయబడునని తెలియజేసినారు.

| S. No. | Name of Work | Est. Amt. in Rupees |
|---|---|---|
| 1 | Supply and delivery of Chairs, Grievance Tables and Visiting Chairs to 85 No's of Grama Sachivalayams in Vijayawada East Constituency. | 84.36 |
| 2 | Supply and delivery of Tables Desks and Lockers to 85 No's of Grama Sachivalayams in Vijayawada East Constituency. | 108.96 |
| | **Total:-** | **193.32** |

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియాంబులును కౌన్సిలు వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE3/136658/2019)

15/44- విజయవాడ నగరపాలక సంస్థ నందు అవుట్ సోర్సింగ్ పద్ధతిపై పని చేయుచున్న ఇంజనీరింగ్, హార్టికల్చర్ మరియు శానిటేషన్ DWACWA / CMEY గ్రూప్ వర్కర్లకు ప్రతి గురువారము మరియు ఆదివారము నందు ఒక పూట సెలవు మంజూరు చేయుచున్నారు. లేబరు యాక్టు మరియు అధికారుల సూచన మేరకు అవుట్ సోర్సింగ్ పద్ధతిపై పని చేయుచున్న ఇంజనీరింగ్, హార్టికల్చర్ మరియు శానిటేషన్ DWACWA / CMEY గ్రూప్ వర్కర్లకు ముఖ్యమైన పండుగ దినములలో అనగా సంక్రాంతి, రంజాన్, దసరా, దీపావళి, క్రిస్టమస్ మొదలగు పండుగలకు వారి వారికి సంబంధించిన ఆచారములకు అనుగుణముగా పండుగ సెలవులను పూర్తి దినము మంజూరు చేయుటకు కౌన్సిల్ వారి అనుమతి కొరకు వ్రాసిన ప్రియాంబులు ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.C6-136676/2019)

16/45- విజయవాడ నగరపాలక సంస్థ యందున్న వివిధ విభాగములలో పనిచేయుచున్న యాభై ఒక్క మంది డేటా ఎంట్రి ఆపరేటర్లు సరఫరా చేయుచున్న M/s. Sierra Software Systems & Solutions వారి కాల పరిమితి ముగియుచున్నది. తదుపరి వీరిని 12 నెలల పాటు కొనసాగించవలసి యున్నది. కావున, అక్టోబర్-2019 నుండి సెప్టెంబర్-2020 వరకు వేతనాలు చెల్లించుటకు తయారు చేసిన అంచనాల వివరములు ఈ క్రింది తెలియపరచడమైనది.

| Sl. No | Description of the Item | Qty. | | Rate | Per | Amount |
|---|---|---|---|---|---|---|
| 1 | Supply of 51 Nos of Data Entry Operators on out sourcing basis for Data Entry Operations in Vijayawada Municipal Corporation having good knowledge for regular data entry work M.S.Office work, and all other computer related work on contract basis for maintenence of computer operations for a period of one year. | 612.00 | Man Months | 15000.00 | 1 month | 9180000.00 |
| 2 | Provision for Employer EPF Share @13.00% | | | | | 1193400.00 |
| 3 | Provision for Employer ESI Share @ 4.75% | | | | | 436050.00 |
| 4 | Provision towards contract profit @ 5% | | | | | 459000.00 |
| 5 | Provision towards GST @ 18% | | | | | 1652400.00 |
| | **TOTAL** | | | | | **12920850.00** |
| | | | | | or Say | **1,29,21,000.00** |

GO.Ms.No.151 (HR1) Planning Policy Department, Dt.08.08.2016 డేటా ఎంట్రి ఆపరేటర్లుకు నెలకు రూ.15,000/- చొప్పున 51 మంది డేటా ఎంట్రి ఆపరేటర్లును సప్లయ్ చేయుటకు తయారు చేసిన అంచనా ఖర్చు రూ.1,29,21,000.00 లకు పరిపాలన అనుమతి మంజూరు చేయుటకు సదరు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియంబులను కౌన్సిలు వారి ముందు ఉంచటమైనది.

(Rc.C6-158690/2016)

17/46- విజయవాడ నగరములో హోటల్స్, రైతు బజారులు, కళ్యాణ మండపములు, రెస్టారెంట్స్, మార్కెట్లు మరియు ఇతర ఘన వ్యర్ధ ఉత్పత్తి కేంద్రాలను అత్యధిక ఘన వ్యర్ధ ఉత్పత్తి కేంద్రాలుగా గుర్తించడమైనది. ఆయా ఘన వ్యర్ధ ఉత్పత్తి కేంద్రాలలో ఒక్కొక్క దాని యందు అత్యధికముగా తడి మరియు పొడి చెత్త రోజుకు 50-100 కేజీలుగా కొన్నింటిని మరియు 100 కేజీలు పైబడినవిగా మరికొన్నింటిని విభజించడమైనది.

మునిసిపల్ సాలిడ్ వేస్ట్ (MSW) రూల్స్/2016 ప్రకారముగా శాస్త్రీయ పద్ధతిలో ఆయా ఘన వ్యర్ధాలను నిర్వహించవలసి యున్నది. విజయవాడ నగరములో అత్యధిక ఘన వ్యర్ధ ఉత్పత్తి కేంద్రాల సంఖ్య ఎప్పటికప్పుడు మారు అవకాశము ఉన్నందున ప్రస్తుతము ఉన్న ఘన వ్యర్ధ ఉత్పత్తిదారులు మరియు భవిష్యత్తులో క్రొత్తగా ఏర్పడే ఘన వ్యర్ధ ఉత్పత్తిదారులందరికీ వర్తింపచేయు విధముగా EOI పిలువవలసి యున్నది.

కావున ఇట్టి అధిక ఘన వ్యర్ధ ఉత్పత్తిదారులు అందరూ వారి వారి సంస్థల ద్వారా ఉత్పత్తి అయ్యే ఘన వ్యర్ధ పదార్ధాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించుటకు వివిధ ఏజెన్సీల వారు నమోదు అగుటకు (Empanelment of Agencies) సదరు రిజిస్ట్రేషన్ కొరకు "ఎక్స్ ప్రెషన్" ఆఫ్ ఇంట్రెస్ట్ (E.O.I) ద్వారా ఆసక్తి గల ఏజెన్సీలను పిలుచుటకు మరియు సదరు అధిక ఘన ఉత్పత్తిదారులే స్వచ్ఛందముగా సదరు నిర్వహణా వ్యయము భరించునట్లు రివైజ్డు ప్రతిపాదన కౌన్సిల్ వారి అనుమతి కొరకు ఉంచడమైనది.

(Rc.F2-140817/2017)

18/47- విజయవాడ నగరపాలక సంస్థ నగరములో గల డివిజన్ల నుండి Compressed natural gas (CNG) వాహనాలను వినియోగించుకొని తడి మరియు పొడి చెత్తను సేకరించి మరియు సేకరించిన చెత్తను ట్రాన్స్ఫర్ స్టేషన్ లకు తరలించవలెనని అధికారులు ఆదేశాలను జారీ చేసినారు.

నగరములో వివిధ డివిజన్లలో గల ప్రతి గృహము నుండి స్వయముగా తడి పొడి చెత్తను సేకరించే పుష్ కార్ట్ లకు బదులుగా CNG వాహనాలను ఉపయోగించి నేరుగా ఆ డివిజన్లలో అందుబాటులో ఉన్న చిన్న కాంపాక్టర్ వాహనముల లోనికి తరలించుటకు, ఈ రకమైన CNG వాహనాలను ఉపయోగించుట వలన నగరములో వాయు కాలుష్యమును నివారించవచ్చును మరియు CNG వాహనాలను పైన తెలిపిన విధముగా చెత్తను సేకరించుట వలన సిబ్బందిని తగ్గించుకొని ఆ సిబ్బందిని మరియొక విధులకు ఉపయోగించుకోవచ్చును.

కావున అధికారుల ఆదేశాలను అనుసరించి ఆథరైజ్డ్ డీలర్ ద్వారా CNG 3 Cum సామర్ధ్యం గల closed box tipper / Autos ( 28వ డివిజన్ నుండి 54వ డివిజన్ కు) కొనుగోలుకై కొటేషన్ తీసుకొని విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల డివిజన్ల నుండి చెత్త సేకరించుటకు ఒక్కొక్క వాహనానికి రూ.6.60 లక్షల (GSTతో కలిపి) చొప్పున మొత్తము 27 నెంబర్లు CNG 3 Cum సామర్ధ్యం గల closed box tipper / Autos కొనుగోలు చేయుటకు అంచనాలను తయారు చేయగా రూ.1,99,60,000/- (అన్ని టాక్స్ లు కలిపి) వచ్చియున్నది.

కావున 27 నెంబర్లు CNG 3 Cum సామర్ధ్యం గల closed box tipper / Autos కొనుగోలుకై అంచనాలను జనరల్ ఫండ్స్ నిధుల నుండి రూ.199.60 లక్షలు పరిపాలనా ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ మరియు “e” ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్ .సి. వి1-133734/19).

19/48- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల అడ్వర్టయిజ్ మెంట్ హోర్డింగ్ లు / బోర్డులు పలు సంస్థలు అనధికారికముగా ఏర్పాటు చేయుచున్నారు. వారి వలన నగరపాలక సంస్థకు వచ్చే ఆడాయమును కోల్పోవటము జరుగుచున్నది.

ఇందుపై సమర్పించునదేమనగా నగరపాలక సంస్థ పరిధిలో అడ్వర్టయిజ్ మెంట్ పన్ను వసూలును నగరపాలక సంస్థ చట్టములోని సెక్షన్ 197 మరియు 420 లోని ప్రొవిజన్స్ ను అనుసరించి వసూలు చేయుట జరుగుచున్నది. సదరు పన్నును 2002-03 సంవత్సరము నుండి 2017-18 వరకు ప్రైవేటు ఏజెన్సీల ద్వారా చేపట్టుట జరిగినది. చివరిసారిగా 2010-11 సంవత్సరములో అడ్వర్టయిజ్ మెంట్ ఛార్జీలు ఈ దిగువ చూపిన విధముగా నోటిఫై చేసి ప్రైవేటు ఏజెన్సీకి పన్ను వసూళ్ళు లైసెన్స్ ను మంజూరు చేయటమైనది.

<u>**నోటిఫై చేయబడిన రేట్లు**</u>

| Sl.No | Nature of Board | A Class in Rs. | B Class in Rs. | C Class in Rs. |
|---|---|---|---|---|
| 1 | Hoarding | 2783.86 Per 2.5 Sq.mts | 2506.13 Per 2.5 Sq.mts | 2227.09 Per 2.5.Sq.mts |
| 2 | Bus Shelters | 2783.86 Per 2.5 Sq.mts | 2506.13 Per 2.5 Sq.mts | 2227.09 Per 2.5 Sq.mts |
| 3 | Pole Ads, Direction Boards. Advt. boards on electrical poles / Siti cable or any other poles | 3341.95 Per board | 3115.81 Per board | 2893.63 Per Board |
| 4 | Boards/six sheets Cinema Boards 10x5 | 6679.94 per board | 6235.58 per board | 5789.90 per board |
| 5 | Electronic Display Boards | 1337.04 per sft | 1337.04 per sft | 1337.04 per sft |
| 6 | Arches per each | 133602.92 | 11335.99 | 101214.89 |
| 7 | Rotating Visions 4x6ft four sides | 77934.92 | 66801.77 | 60729.20 |

| | | | | |
|---|---|---|---|---|
| 8 | Temporary Arches | 33401.06 | 26719.79 | 22266.93 |
| 9 | Balloons / inflatables each per month | 11132.80 | 11132.80 | 11132.80 |
| 10 | Fluit Boards 2 x1 size | 56.86<br>Per month | 43.64<br>Per month | 39.67<br>Per month |
| 11 | Vertical Ads on Poles 3x2 each | 280.37<br>per month | 268.46<br>per month | 256.56<br>per month |
| 12 | Mobile Media | 2044.58<br>for 2.5 sq.mts | 1772.15<br>for 2.5 sq.mts | 1649.15<br>for 2.5 sq.mts |
| 13 | Glow signs | 2453.23<br>for 2.5 sq.mts | 2126.58<br>for 2.5 sq.mts | 1961.26<br>for 2.5 sq.ms |
| 14 | Wall paintings | 1225.95<br>for 2.5 sq.mts | 1063.29<br>for 2.5 sq.mts | 981.29<br>for 2.5 sq.mts |
| 15 | Neon signs | 4906.47<br>for 2.5 sq.mts | 4253.16<br>for 2.5 sq.mts | 3922.53<br>for 2.5 sq.mts |
| 16 | Cloth banners parallel to road | 132.25<br>per each<br>per week | 132.25<br>per each<br>per week | 132.25<br>per each<br>per week |
| 17 | Traffic Umbrellas | 13225<br>per each | 10580<br>per each | 7935<br>per each |
| 18 | Road shows | 1322.50<br>per day | 1058.00<br>per day | 793.50<br>per day |
| 19 | Advertisements on any type of public utilities | 2783.86<br>per 2.5 sq.mts | 2506.13<br>per 2.5 sq.mts | 2227.09<br>per sq.mts |
| 20 | Wall posters on private walls only | 1322.50<br>per 100 posters | 1322.50<br>per 100 posters | 1322.50<br>per 100 posters |

TPO, అడ్వర్టయిజ్ మెంట్ వారు నిర్వహించుచున్న సర్వే యందు అనేక బోర్డులు అనధికారముగా ఏర్పాటు చేయబడినట్లు కనుగొనబడి అట్లు ఏర్పాటు చేయబడినటువంటి బోర్డులు తొలగించుటకు జరుగుచున్నది.

గౌరవ హై కోర్టు వారి ఉత్తర్వులు WP.No.41898/2018 ననుసరించి 2018-19 సంవత్సరము నుండి డిపార్టుమెంటు ద్వారా అడ్వర్టయిజ్ మెంట్ పన్ను వసూళ్ళు చేయబడుచున్నవి.

అనధికారికముగా ఏర్పాటు చేసిన బోర్డుల విషయమై పెనాల్టీగా రూ.5,000/-లు వసూలు చేయుటకు మరియు బోర్డు సైజును బట్టి అడ్వర్టయిజ్ మెంట్ పన్నును 2010-2011 సంవత్సరములో నోటిఫై చేసిన ప్రకారము 2018-19 సంవత్సరము నుండి వసూలు చేయుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది. (G1-163030/10)

20/49- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల పార్కులు, ప్లే గ్రౌండ్స్ మరియు స్టేడియంలు మొదలగు వాటికి వాడుకొనుటకుగాను ఛార్జీలు వసూలు చేయుట ద్వారా ఆదాయము పొందుట జరుగుచున్నది. కానీ, సదరు వసూలు కాబడిన ఆదాయమును వాటి అభివృద్ధికి ఖర్చు చేయనందున పార్కులు, ప్లే గ్రౌండ్స్ మరియు స్టేడియంలు అభివృద్ధికి నోచుకొనుట లేదు.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఆదాయము పొందుతున్న పార్కులు, ప్లే గ్రౌండ్స్ మరియు స్టేడియంలు వాటిపై వచ్చు ఆదాయములో 25% వాటి అభివృద్ధికి వినియోగించుటకు గాను తగు నియమావళి రూపొందించుటకు గాను ఎస్టేట్ ఆఫీసరు మరియు ముగ్గురు అధికారులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేయు విషయమై నిర్ణయముపై కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-136712/2019)

21/50- విజయవాడ నగరపాలక సంస్థ నందు షాపింగ్ కాంప్లెక్స్ లు, కమ్యూనిటీ హాల్సు, కళ్యాణమండపములు, కర్మల భవనములు, యితర లీజులు మరియు పార్కింగ్ ప్రదేశములు ఎస్టేట్ సెక్షన్ నందు నిర్వహించబడుచున్నవి. షాపింగ్ కాంప్లెక్స్ లకు గాను నెలసరి అద్దె, కమ్యూనిటీ హాల్స్, కళ్యాణ మండపములు, కర్మల భవనములకు వార్షిక అద్దెలు వసూలు చేయబడుచున్నవి. సదరు అద్దెలు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారిచే తయారు చేయబడిన Modules ద్వారా వసూలు చేయుట జరుగుచున్నది.

లీజుదారుడు ప్రతినెలా ఒకటవ తేదీ నుండి 10వ తీదీ లోగా చెల్లించుటకు గాను లీజుదారుల బ్యాంకు అక్కౌంట్ గల ఖాతాల నుండి నగరపాలక సంస్థకు చెల్లించుటకు గాను (Standing Instructions) ఆమోదం తెలుపు పద్ధతిని ఇప్పటి నుండి అమలు చేయుటకు గాను మరియు ప్రస్తుతము ఉన్న లీజుదారులకు కూడా సదరు పద్ధతిని అమలుపరచుటకు గాను తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc. N1-136709/2019)

22/51- NGT స్టేట్ కమిటీ వారి డైరెక్షన్ మరియు MSW M&H రూల్స్ 2016 ప్రకారము కాలుష్య నియంత్రణ మండలి వారి సూచనల మేరకు కార్పోరేషన్ పరిధిలో ఉత్పత్తి జరుగుచున్న MSW నందలి RDFను తప్పనిసరిగా దగ్గరలోని సిమెంట్ ఫ్యాక్టరీలలో ఇంధనముగా ఉపయోగించుటకు ఇవ్వవలసి ఉన్నది.

ఈ విషయముపై ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారు సిమెంట్ ఫ్యాక్టరీలు మరియు ULBల మధ్య అవగాహన కొరకు పలు సమావేశములు ఏర్పాటు చేసినారు. ఆ సమావేశముల నందు సంప్రదింపులు జరిపిన పిదప Ultra Tech, జగ్గయ్యపేట వారు VMC నుండి తమ సొంత ఖర్చులతో RDFను తరలించుటకు అంగీకరించినారు. కావున, సదరు విషయమై వారితో MOU చేసుకొను నిమిత్తము కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది.

(Rc.V1-137127/2019)

23/52- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు అమృత్ పథకము క్రింద 2015 నుండి వివిధ పనులు జరుగుచున్నందున, ప్రస్తుతము Urban Planner పోస్ట్ ఖాళీగా ఉన్నందున మరియు NGT వారి నిబంధనల ప్రకారము సాంకేతిక నిపుణల అవసరము ఉన్నందున, Urban Planner (Landscape Archtect) మరియు Solid Waste Management Expert లను

నియమించవలసినదిగా APUFIDC వారిని కోరగా, Lr.No.2158/AMRUT/CMMU/2017, Dt.25-10-2019 నందు ముందస్తుగా జీతభత్యములను కార్పోరేషన్ వారు చెల్లించు విధముగా ఒక Urban Planner ను బదిలీపై ఇచ్చుటకు గాను లేదా ఒక Urban Planner ను మరియు Solid Waste Management Expert ను మిషన్ పీరియడ్ (i.e., 2020 March) వరకు అమలులో ఉన్న నియమ నిబంధనలకు లోబడి VMC వారు నియమించుకొను విధముగా, తదుపరి ఆ చెల్లించిన జీతభత్యములను APUFIDC వారు తిరిగి చెల్లించబడునని తెలిపియున్నారు.

కావున, 1 Solid Waste Management Expert ను మరియు 1 Urban Planner (Landscpae Artecht) ను 5 నెలల కాలమునకు APUFIDC వారిచే నిర్ణయించబడిన వేతనములను Nov-2019 నుండి March-2020 వరకు మొత్తము 2x5x55,000 = రూ.5,50,000/-లు పరిపాలనా ఆమోదము కొరకు కౌన్సిల్ వారికి వ్రాసిన ప్రియాంబులు ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.V1-137127/19)

24/53- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని ఉన్న 28వ డివిజన్ లో హౌసింగ్ బోర్డు కాలనీ మెయిన్ రోడ్డు (అప్పా బజార్ రోడ్డు) బై పాస్ రోడ్డు జంక్షన్ నుండి హౌసింగ్ బోర్డు ఆఫీసు వరకు అక్కడక్కడ గుంటలు ఏర్పడి రోడ్డు దెబ్బ తిని ఉన్నందు వలన పాదచారులకు మరియు వాహనదారులకు అసౌకర్యం కలుగుచున్నది. ఇందుకు గాను 28వ డివిజన్ లో హౌసింగ్ బోర్డు కాలనీ మెయిన్ రోడ్డు (అప్పా బజార్ రోడ్డు) బై పాస్ రోడ్డు జంక్షన్ నుండి హౌసింగ్ బోర్డు ఆఫీసు వరకు వైడనింగ్ చేసి బి.టి.రోడ్డు వేయవలసిన అవసరము ఎంతైనా ఉన్నది మరియు రహదారులను రోడ్డుకు ఇరుప్రక్కల ఉన్న సైడ్ డ్రైన్ వరకు వెడల్పు చేసి సైడ్ మార్జిన్లను, పెవర్ బ్లాక్స్ తో నిర్మించవలసియున్నది.

కావున, ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు "28వ డివిజన్ లో హౌసింగ్ బోర్డు కాలనీ మెయిన్ రోడ్డు (అప్పా బజార్ రోడ్డు) బై పాస్ రోడ్డు జంక్షన్ నుండి హౌసింగ్ బోర్డు ఆఫీసు వరకు వైడనింగ్ చేసి బి.టి.రోడ్డు వేయుటకు" గాను 2018-19 యస్.యస్.ఆర్. మరియు లోకల్ రేట్ల ప్రకారము రూ.140.00 లక్షలకు అంచనాలు తయారు చేయటమైనది.

అందులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి చేపట్టుటకు ప్రతిపాదనలను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ముందుంచడమైనది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rupees in Lakhs. |
|---|---|---|
| 1 | Widening of BT Road to Housing borad colony main road (Appana Bazar road) from bye-pass road junction to Housing board office junction in 28th division at Circle-I area. | 140.00 |

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.E6-136160/2019)

25/54- విజయవాడ నగరములో నూతనముగా నిర్మించబడుచున్న కమర్షియల్ బిల్డింగులు (రోజుకు 50 కేజీల కన్నా ఎక్కువ చెత్తను ఉత్పత్తి చేసే వ్యాపార సంస్థలు) మరియు 10 యూనిట్ల కన్నా ఎక్కువ నిర్మించబడుతున్న రెసిడెన్షియల్ బిల్డింగులు విధిగా empanelled vendors disposal operators తో బల్క్ వేస్ట్ అగ్రిమెంటు అవ్వవలసియున్నది. అట్లు అగ్రిమెంటును సమర్పించిన పిదప మాత్రమే పైన పేర్కొనిన భవనములకు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లను జారీ చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.G1-137018/19)

26/55- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి జి.ఓ.ఎమ్.ఎస్.నెం.49, ఐ & సి.ఎ.డి (పిడబ్ల్యు:రిఫామ్స్) డిపార్టుమెంటు, తేది.02-03-2009 ద్వారా ఏర్పాటు చేయబడిన చీఫ్ ఇంజనీర్స్ కమిటీ (BOCE) వారు తేది.01-08-2019న సమావేశమై 2019-20 సంవత్సరమునకు కావలసిన కామన్ స్టాండర్డ్ షెడ్యూల్ రేట్లను అన్ని ఇంజనీరింగ్ డిపార్టుమెంటులకు వర్తించు విధముగా నిర్ణయించినారు.

పిదప ఇంజనీర్-ఇన్-చీఫ్ జలవనరులు శాఖ వారు ప్రొసీడింగ్స్ నెం.ENC/IW/P&M/E.E-1/DEE-2/AEE(K)SOR 2019-20/Vol.3, dt.24-09-2019 ద్వారా కామన్ స్టాండర్డ్ షెడ్యూల్ రేట్లను తయారు చేసి అన్ని రేట్లను వెబ్ సైట్ ద్వారా విడుదల చేసినారు.

ప్రభుత్వము వారు క్రొత్త ఇసుక పాలసీని తెచ్చి ఇసుక రేటును ఒక టన్నుకు గాను రూ.375/-లుగా నిర్ణయించినారు. దీనిని చీఫ్ ఇంజనీర్స్ కమిటీ (BOCE) వారు 17-10-2019 నాడు ఆమోదించి SSR 2019-20లో ఉన్న వివిధ రకములైన ఇసుక యొక్క రేట్లను ఈ క్రింది విధముగా సవరించి లేఖ నెం.ENC/IW/SE(P&M)/EE.1/DEE.2/AEE.(K)SoR 2019-20/VOL.4, Dt.25-10-2019 ద్వారా తెలియపరిచినారు.

| SoR Item No. | Description of the Item as per SoR Nomenclature | Unit of Measurement | For | Read as |
|---|---|---|---|---|
| | | | | Excluding GST and Seignorage charges |
| 27 (a) | Fine Aggregate / Sand (Unscreened) for Concrete and Filtering items | Cum. | Rs.100/- | Rs.510/- |
| 27 (b) | Fine Aggregate / Sand (Unscreened) for filling | Cum. | Rs.100/- | Rs.375/- |

| | | | | |
|---|---|---|---|---|
| 28 | Fine Aggregate / Sand (Screened) for Mortars, Plastering items and sand blasting items (Including screening charges) | Cum. | Rs.182/- | Rs.590/- |

పై తెలిపిన ఇసుక రేట్లు ప్రభుత్వము క్రొత్త ఇసుక పాలసీ అమలులోకి వచ్చిన పిదప తయారు చేయు అంచనాలకు వర్తించును.

కావున పైన పేర్కొన్న ప్రొసీడింగ్స్ ద్వారా నిర్ణయించిన ఇసుక రేట్లను విజయవాడ నగరపాలక సంస్థ నందు చేపట్టు పనుల అంచనాల తయారీ నందు వర్తింప చేయుటకు సమాచార నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.CE-150557/2015)

27/56- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి జి.ఓ.ఎమ్.ఎస్.నెం.49, ఐ & సి.ఎ.డి (పిడబ్ల్యు:రిఫామ్స్) డిపార్టుమెంటు, తేది.02-03-2009 ద్వారా ఏర్పాటు చేయబడిన చీఫ్ ఇంజనీర్స్ కమిటీ (BOCE) వారు తేది.01-08-2019న సమావేశమై 2019-20 సంవత్సరమునకు కావలసిన కామన్ స్టాండర్డ్ షెడ్యూల్ రేట్లను అన్ని ఇంజనీరింగ్ డిపార్టుమెంటులకు వర్తించు విధముగా నిర్ణయించినారు.

పిదప ఇంజనీర్-ఇన్-చీఫ్, జలవనరుల శాఖ వారు ప్రొసీడింగ్స్ నెం.ENC/IW/P&M/EE-1/DEE-2/AEE(K)SOR 2019-20/Vol.3, dt.24-09-2019 ద్వారా కామన్ స్టాండర్డ్ షెడ్యూల్ రేట్లను తయారు చేసి అన్ని రేట్లను వెబ్ సైట్ ద్వారా విడుదల చేసినారు.

కావున, పైన పేర్కొన్న చీఫ్ ఇంజనీర్స్ కమిటీ ప్రొసీడింగ్స్ ద్వారా నిర్ణయించిన కామన్ స్టాండర్డ్ షెడ్యూల్ 2019-20 రేట్లను విజయవాడ నగరపాలక సంస్థ నందు చేపట్టు పనుల అంచనాల తయారీ నందు వర్తింప చేయుటకు సమాచార నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.CE-150557/2015)

28/57- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో ఉన్న 28వ డివిజన్ లో హౌసింగ్ బోర్డు కాలనీ మెయిన్ రోడ్డు (Y జంక్షన్ రోడ్డు) క్రాంటే రోడ్డు నుండి అప్పా బజార్ మెయిన్ రోడ్డు వరకు గుంటలు ఏర్పడి రోడ్డు దెబ్బతిని ఉన్నందువలన పాదచారులకు మరియు వాహనదారులకు అసౌకర్యం కలుగుచున్నది. ఇందుకుగాను 28వ డివిజన్ లో హౌసింగ్ బోర్డు కాలనీ మెయిన్ రోడ్డు (Y జంక్షన్ రోడ్డు) క్రాంటే రోడ్డు నుండి అప్పా బజార్ మెయిన్ రోడ్డు వరకు వైడనింగ్ చేసి బి.టి.రోడ్డు వేయవలసిన అవసరము ఎంతైనా ఉన్నది మరియు రహదారులను రోడ్డుకు ఇరుప్రక్కల ఉన్న సైడ్ డ్రైన్ వరకు వెడల్పు చేసి సైడ్ మార్జిన్లను పేవర్ బ్లాక్స్ తో నిర్మించవలసియున్నది.

కావున ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు “28వ డివిజన్ లో హౌసింగ్ బోర్డు కాలనీ మెయిన్ రోడ్డు (Y జంక్షన్ రోడ్డు) క్రాంబే రోడ్డు నుండి అప్నా బజార్ మెయిన్ రోడ్డు వరకు వైడనింగ్ చేసి బి.టి.రోడ్డు వేయుటకు” గాను 2018-19 యస్.యస్.ఆర్. మరియు లోకల్ రేట్ల ప్రకారము రూ.116.00 లక్షలకు అంచనాలు తయారు చేయటమైనది.

అందులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి చేపట్టుటకు ప్రతిపాదనలను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ముందు ఉంచటమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount Rupees in Lakhs. |
|---|---|---|
| 1 | Widening of BT road to Housing board colony main road (Y junction road) from Crombay road to Apana Bazar main road in 28th division at Circle-I area. | 116.00 |

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కొరుచూ వ్రాసిన ప్రియాంబులను కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

(Rc.E6-136159/2019)

29/58- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సెక్షన్ నందు పని చేయుచున్న శ్రీ ముంగి యేసు @ (మహేష్) అను కాంట్రాక్టు వర్కర్ ది.22-03-2016 తేదీన రాత్రి 12.00 గం.లకు గోపాల్ రెడ్డి నియర్ డీజీపి ఆఫీస్ వద్ద గల UGD Manhole బ్లాకు క్లియర్ చేయుచుండగా సదరు వ్యక్తి ప్రమాదమునకు గురి అయినాడు. అక్కడ పని చేయుచున్న మిగతా వారు అయిన ఎయిర్ టెక్ మిషన్ డ్రైవర్ ఉదయ రాజు, కోటయ్య, రాజు అను వారు వెంటనే ప్రక్క వీధిలో ఉన్న మెట్రో హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళినారు. సదరు వ్యక్తి వైద్య చికిత్స పొందుతూ 23-03-2016న మధ్యాహ్నం 2.20 నిమిషాలకు చనిపోయినాడు. ఈ పని వారికి సంబంధించిన కాంట్రాక్టర్ (దేవుళ్ళ శ్రీనివాస రావు, S/o.రత్తయ్య) చే 2.00 లక్షల రూపాయలు పరిహారము చెల్లించడమైనది. మరియు జక్కంపూడి హౌసింగ్ కాలనీ నందు 234-FF-2, 28-03-2016న ఇంటిని మరియు అతని భార్య అయిన శ్రీమతి ముంగి రమణకు కాంట్రాక్టు వర్కర్ గా ఉద్యోగము కల్పించడమైనది. కానీ సఫాయి కర్మ చట్టము 2013 ప్రకారము ఈ విధముగా ఏమైనా ప్రమాదం జరిగి మరణములు సంభవించినప్పుడు సదరు మృతినికి రూ.10.00 లక్షలు పరిహారము ఇవ్వవలసి ఉన్నందున ప్రభుత్వం వారు D.O. Lr.No.12068/1/2018-M3, dt.27-10-2019 ద్వారా మిగతా 8.00 లక్షల రూపాయలు పరిహారము చెల్లించవలసినదిగా సూచించారు. కావున ఈ సమాచారం కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది.

(Rc.EE-III/137246/2019)

30/59- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల రామలింగేశ్వర నగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పంప్ హౌస్ నందు ఆపరేటర్ గా పని చేయుచున్న శ్రీ మర్రివాడ దక్షిణామూర్తి అను కాంట్రాక్టు వర్కర్ ది.02-09-2016 తేదీన రాత్రి 7.00 గం.లకు జారి డ్రైనేజీ సంప్ లో పడి సదరు వ్యక్తి ప్రమాదమునకు గురి అయినాడు. వారి కుటుంబ సభ్యులు డ్యూటీ నుండి ఇంటికి రాలేదని చెప్పగా సంప్ దగ్గరకు వెళ్ళి వెతికించగా సదరు వ్యక్తి సంప్ లో చనిపోయి తేలుతూ కనిపించాడు. సదరు వ్యక్తి పని చేయుటకు సప్లై చేసిన కాంట్రాక్టర్ (శ్రీ నూతక్కి రామ మోహన్) చే 2.00 లక్షల రూపాయలు పరిహారము వారి భార్య శ్రీమతి మర్రివాడా అనసూయమ్మకు చెల్లించడమైనది. కానీ సఫాయి కర్మచారి చట్టము ప్రకారము ఈ విధముగా ఏమైనా ప్రమాదం జరిగి మరణములు సంభవించినప్పుడు సదరు మృతినికి రూ.10.00 లక్షలు పరిహారము ఇవ్వవలసి ఉన్నందున ప్రభుత్వం వారు D.O.Lr.No.12068/1/2018-M3, dt.27-10-2019 ద్వారా మిగతా 8.00 లక్షల రూపాయలు పరిహారము చెల్లించవలసినదిగా సూచించిచారు. కావున ఈ సమాచారం కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది.

(Rc.EE-III/137247/2019)

31/60- విజయవాడ నగరపాలక సంస్థ నుండి ఆఫీసు వారి లేఖ నెం.Rc.F1-1057619/2016, dt.17-01-2017తో 11 మంది ఆయుర్వేదిక్ డాక్టర్లని విజయవాడ నగరపాలక సంస్థలో వారి సేవలను వినియోగించుకొనుటకు అనుమతి కోరగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము G.O.Ms.No.551, MA&UD (D2) డిపార్టుమెంటు, తేది.01-08-2017 ప్రకారము 10 మందికి మాత్రమే ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ల సేవలను 2 సంవత్సరముల పాటు వినియోగించుటకు అనుమతి ఇవ్వడమైనది. కానీ 2007 నుండి దఫాలు వారీగా 11 మంది ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ల వారి సేవలను విజయవాడ నగరపాలక సంస్థలో వినియోగించుకొనుట జరుగుచున్నది. కావున 11 మంది ఈ దిగువ తెలిపిన ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ల వారి యొక్క కాలపరిమితి ది 2019-10-03.నాటితో ముగిసినందున వారి యొక్క కాలపరిమితిని ది 2019-10-04.నుండి మరియొక రెండు సంవత్సరములు పాటు పొడిగించుటకు మరియు ప్రభుత్వము వారికి లేఖ ద్వారా కోరుటకు ఆఫీసు సూచన చదవడమైనది .

| క్రమ సంఖ్య | మెడికల్ ఆఫీసర్ల పేర్లు | పని చేయు స్థలము |
|---|---|---|
| 1 | డా. వి. అరుణ కుమారి | దుర్గా పురం డిస్పెన్సరీ |
| 2 | డా. వి.మురళీ మోహన్ | సింగ్ నగర్ డిస్పెన్సరీ |
| 3 | డా. వి.సుశీల | విద్యాధర పురం డిస్పెన్సరీ |
| 4 | డా. డి.రజియా | రాజీవ్ నగర్ డిస్పెన్సరీ |
| 5 | డా. పి.రవీంద్ర బాబు | కొత్త పేట డిస్పెన్సరీ |
| 6 | డా. యన్.ధరణి కుమార్ | హనుమాన్ పేట డిస్పెన్సరీ |
| 7 | డా. సిహెచ్.ప్రతిమ | సీతన్న పేట డిస్పెన్సరీ |
| 8 | డా. జి.జి.మనోజ్ | రాజరాజేశ్వరి పేట డిస్పెన్సరీ |

| | | |
|---|---|---|
| 9 | డా. యం.సత్యనారాయణ | లబ్బీ పేట డిస్పెన్సరీ |
| 10 | డా. పి.వి.భవానీ దుర్గా ప్రసాద్ | రామలింగేశ్వర నగర్ డిస్పెన్సరీ |
| 11 | డా. వి.సాయి నీల కుమారి | వించి పేట డిస్పెన్సరీ |

(Rc.F1-157960/2016)

32/61- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రాజీవ్ గాంధీ పార్కులోని 1100 చ.మీటర్ల ఖాళీ స్థలములో ఏర్పాటు చేసిన ఆట పరికరములైన జైంట్ వీల్, మెషిన్ ట్రీ, కొలంబస్ ఏర్పాటు చేసి నిర్వహించుటకు గాను శ్రీ పి.అన్నారావు గారికి 9 సంవత్సరముల కాలమునకు, సంవత్సరపు అద్దె రూ.7,50,000/-లు చెల్లించు పద్ధతిపై మరియు ప్రతి 3 సంవత్సరములకు ఒకసారి అద్దెను 33 1/3% పెంచుతూ రెన్యువల్ చేయు విధముగా లీజుపై కేటాయించుటకు తీర్మానించిన కౌన్సిల్ వారి తీర్మానము నెం.17/123, dt.05-08-2015ను చదవడమైనది. సదరు తీర్మానము ప్రకారము పై తెలిపిన పనిని శ్రీ పి.అన్నారావు గారికి ఉత్తర్వుల నెం.Rc.H1-120509/2013, తేది.27-08-2015 నందు లీజుపై ది.1-2-2016 నుండి ప్రతి 3 నెలలకు రూ.1,87,500/-ల చొప్పున నాలుగు త్రై మాసికములకు కలిపి మొత్తము రూ.7,50,000/-లు చొప్పున అద్దె చెల్లించేటట్లు ఉత్తర్వులు జారీ చేయడమైనది.

సదరు లీజుదారుడు లీజు బకాయిలు సకాలములో చెల్లించని కారణముగా, చెల్లించవలసిన బకాయిలు మొత్తము మరియు ఆలస్యమునకు లీజు నిబంధనల ప్రకారం పెనాల్టీగా రోజుకు రూ.500/-ల చొప్పున కూడా చెల్లించవలసినదిగా, లేని యెడల వారిపై తగు చర్యలు తీసుకొనబడునని తెలియచేయుచూ ది.04-10-2016, ది.22-05-2017, ది.25-05-2017 మరియు ది.27-06-2019న గల నోటీసులలో వారు చెల్లించవలసిన బకాయిల మొత్తము వెంటనే చెల్లించవలసినదిగా లీజుదారుని ఆదేశించడమైనది. కానీ, లీజుదారుడు ఎటువంటి చెల్లింపులు చేయకుండా ది.26-08-2018న గల తన అర్జీ నందు, ది.23-03-2016న అప్పటి కమీషనరు గారు ఏ విధమైన ఆట పరికరములు ఏర్పాటు చేయవద్దని మౌఖికముగా తెలియచేసినారనియూ కావున, తను వినియోగించుకొనిన స్థలమునకు టెండరు నందు తను కోట్ చేసిన విలువను పరిగణనలోనికి తీసుకొని దానికి అనుగుణముగా అద్దె నిర్ణయించవలసినదిగా కోరినారు. కానీ, వారి అర్జీతో పాటు అప్పటి కమీషనరు గారు ఆట పరికరములను ఏర్పాటు చేయవద్దని ఆదేశించిన ఉత్తర్వులు ఏమియును సమర్పించియుండలేదు.

విజయవాడ నగరపాలక సంస్థ నందలి రికార్డులు పరిశీలన చేసిన తదుపరి లీజుదారు ఈ క్రింది పట్టికలో తెలిపిన లీజు మొత్తమును చెల్లించవలసియున్నది.

| వరుస సంఖ్య | లీజు కాల పరిమితి | చెల్లించ వలసిన లీజు ఒక సంవత్సరమునకు | పెనాల్టీ ఒక రోజుకు @ రూ.500/- | చెల్లించవలసిన మొత్తం రూ. |
|---|---|---|---|---|
| 1 | మొదటి లీజు కాల పరిమితి 01.02.2016 నుండి 31.01.2019 | రూ.7,50,000/- X 3 = **రూ.22,50,000/-** | 1096 రోజులు x 500/- = రూ.5,48,000/-లు | 27,98,000/- |
| 2 | రెండవ లీజు కాల పరిమితి ప్రారంభము కారణముగా ది.1.2.2019 నుండి చెల్లించవలసిన లీజు మొత్తము రూ.7,50,000/- లపై 33 1/3 % పెంపుదల (రూ.7,50,000/- + 2,49,975/-) అనగా సంవత్సరమునకు రూ.9,99,975/- | **రూ .7,49,925/-** (ది.01-02-2019 నుండి ది.31-10-2019 వరకు చెల్లించవలసిన అద్దె) | 273 రోజులు x 500/- = రూ.1,36,500/-లు | 8,86,425/- |
| చెల్లించవలసిన మొత్తము | | 29,99,925/- | 6,84,500/- | 36,84,425/- |

కావున, లీజుదారుడు అయిన శ్రీ P.అన్నారావు లీజు బకాయిలు మరియు పెనాల్టీతో పాటు చెల్లించవలసిన రూ.36,84,425/-లు చెల్లించనందున, వారిపై తదుపరి చర్యలు గైకొనుటకుగాను అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.N1-120509/2013)

33/62- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రాజీవ్ గాంధీ పార్కులోని 1 నుండి 23 వరకు గల నిర్దేశిత రూములలో అమ్యూజ్ మెంట్ ఆట పరికరములు అనగా బంపర్ కార్లు, బౌలింగ్ గేమ్స్, ఇంప్లాంటబుల్ ఐటమ్స్ మరియు వివిధ పిల్లల రైడ్స్ ఏర్పాటు చేసి నిర్వహించుటకు గాను శ్రీ పి.అన్నారావు గారికి 9 సంవత్సరముల కాలమునకు, సంవత్సరపు అద్దె రూ.7,00,000/-లు చెల్లించు పద్ధతిపై మరియు ప్రతి 3 సంవత్సరములకు ఒకసారి అద్దెను 33 1/3% పెంచుతూ రెన్యువల్ చేయు విధముగా లీజుపై కేటాయించుటకు తీర్మానించిన కౌన్సిల్ వారి తీర్మానము నెం.16/122, dt.05-08-2015ను చదవడమైనది. సదరు తీర్మానము ప్రకారము పై తెలిపిన పనిని శ్రీ పి.అన్నారావు గారికి ఉత్తర్వుల నెం. Rc.H1-120512/2013, తేది.27-08-2015 నందు లీజుపై అప్పగిస్తూ ఆట పరికరములు ఏర్పాటు చేసుకొనుటకు 5 నెలల కాలము అనగా 01-09-2015 నుండి 31-01-2016 వరకు అనుమతించడమైనది. సదరు ఉత్తర్వులలోని 6వ నిబంధన ప్రకారము లీజుదారుడు లీజు కాలము మొదలు అయిన తేదీ అనగా ది.01-02-2016 నుండి ప్రతి 3 నెలలకు రూ.1,75,000/-ల చొప్పున నాలుగు త్రైమాసికములకు కలిపి మొత్తము రూ.7,00,000/-లు చొప్పున అద్దె చెల్లించేటట్లు ఉత్తర్వులు జారీ చేయడమైనది.

సదరు లీజుదారుడు లీజు బకాయిలు సకాలములో చెల్లించని కారణముగా, చెల్లించవలసిన బకాయిలు మొత్తము మరియు ఆలస్యమునకు లీజు నిబంధనల ప్రకారం పెనాల్టీగా రోజుకు రూ.500/-ల చొప్పున కూడా చెల్లించవలసినదిగా, లేని యెడల వారిపై తగు చర్యలు తీసుకొనబడునని తెలియచేయుచూ ది.04-10-2016, ది.22-05-2017, ది.25-05-2017 మరియు ది.27-06-2019న గల నోటీసులలో వారు చెల్లించవలసిన బకాయిల మొత్తము వెంటనే చెల్లించవలసినదిగా లీజుదారుని ఆదేశించడమైనది. కానీ, లీజుదారుడు ఎటువంటి చెల్లింపులు చేయకుండా ది.26-08-2018న గల తన అర్జీ నందు ది.23-03-2016న అప్పటి కమీషనరు గారు ఏ విధమైన ఆట పరికరములు ఏర్పాటు చేయవద్దని మౌఖికముగా తెలియచేసినారనియూ కావున, తను వినియోగించుకొనిన స్థలమునకు టెండరు నందు తను కోట్ చేసిన విలువను పరిగణనలోనికి తీసుకొని దానికి అనుగుణముగా అద్దె నిర్ణయించవలసినదిగా కోరినారు. కానీ, వారి అర్జీతో పాటు అప్పటి కమీషనరు గారు ఆట పరికరములను ఏర్పాటు చేయవద్దని ఆదేశించిన ఉత్తర్వులు ఏమియును సమర్పించియుండలేదు.

విజయవాడ నగరపాలక సంస్థ నందలి రికార్డులు పరిశీలన చేసిన తదుపరి లీజుదారు ఈ క్రింది పట్టికలో తెలిపిన లీజు మొత్తమును చెల్లించవలసియున్నది.

| వరుస సంఖ్య | లీజు కాల పరిమితి | చెల్లించ వలసిన లీజు ఒక సంవత్సరమునకు | పెనాల్టీ ఒక రోజుకు @ రూ.500/- | చెల్లించవలసిన మొత్తం రూ. |
|---|---|---|---|---|
| 1 | మొదటి లీజు కాల పరిమితి 01.02.2016 నుండి 31.01.2019 | రూ.7,00,000/- X 3 = **రూ.21,00,000/-** | 1096 రోజులు x 500/- = రూ.5,48,000/-లు | 26,48,000/- |
| 2 | రెండవ లీజు కాల పరిమితి ప్రారంభము కారణముగా ది.1.2.2019 నుండి చెల్లించవలసిన లీజు మొత్తము రూ.7,00,000/- లపై 33 1/3 % పెంపుదల (రూ.7,00,000/- x 33 1/3 % = 2,33,310/- అనగా సంవత్సరమునకు రూ.9,33,310/-) | **రూ .6,99,983/-** (ది.01-02-2019 నుండి ది.31-10-2019 వరకు చెల్లించవలసిన అద్దె) | 273 రోజులు x 500/- = రూ.1,36,500/-లు | 8,36,483/- |
| చెల్లించవలసిన మొత్తము | | 27,99,983/- | 6,84,500/- | 34,84,483/- |

కావున, లీజుదారుడు అయిన శ్రీ P.అన్నారావు లీజు బకాయిలు మరియు పెనాల్టీతో పాటు చెల్లించవలసిన రూ.34,84,483/-లు చెల్లించనందున, వారిపై తదుపరి చర్యలు గైకొనుటకుగాను అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.N1-120512/2013)

34/63- Mrs.Shashi Rekha Mane, D/o. Arun Kumar Mane ఛైర్ పర్సన్, జంతుమిత్ర ట్రస్ట్ అనే స్వచ్ఛంద సంస్థ వారు తమ సంస్థ లాభరహిత సంస్థ అని, విజయవాడ నగరము నందు నిరాశ్రయమైన వివిధ రకముల జంతువుల సంక్షేమము మరియు వాటి జంతువుల సంరక్షణ హక్కుల కొరకు పని చేయుచున్న సంస్థ అని, జంతుమిత్ర ట్రస్ట్ వాలంటీర్ల బృందము క్రియాశీలకముగా విజయవాడ నగరము నందు అనేక రకములైన జంతు సంరక్షణ కార్యక్రమములో పాల్గొనుచూ, వివిధ రకములైన నిరాశ్రయమైన వీధులలో సంచరించుచున్న జంతువులకు వైద్య సహాయము అందించుచున్నారనియూ, అదేవిధముగా నిరాశ్రయమైన జంతువులలో అవసరమైన వాటికి మెడికల్ ట్రీట్మెంట్ చేసి వాటిని ఒక షెల్టరులో పెట్టి రెగ్యులర్ గా వాటి ఆరోగ్యము గురించి చర్యలు తీసుకొనవలసి యున్నదని, అమెరికన్ హాస్పిటల్ వంతెన ప్రక్కన కృష్ణలంక కట్టమీద ఉన్న కర్మల భవనము అనువుగా ఉండుననియూ తమ అర్జీ ద్వారా తెలియజేసినారు.

ఇందుపై, అమెరికన్ హాస్పిటల్ వంతెన ప్రక్కన కృష్ణలంక కట్టమీద ఉన్న కర్మల భవనము నందు విజయవాడ నగరపాలక సంస్థ వారు Animal first Aid Center ను జంతుమిత్ర ట్రస్ట్ వారి సహకారముతో మరియు విజయవాడ నగరపాలక సంస్థ అజమాయిషీలో జంతుమిత్ర ట్రస్ట్ వారి సొంత ఖర్చులతో జంతువులకు వైద్యము చేయుటకు అవసరమైన ఏర్పాట్లను చేసుకొని ఉచితముగా నిరాశ్రయమైన మరియు గాయపడిన జంతువులకు వైద్య సేవను అందించుటకు, జంతుమిత్ర ట్రస్ట్ వారిని అనుమతించు విషయమై నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందించిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-108583/2014)

35/64- విజయవాడ నగరపాలక సంస్థ రోడ్ల మీద పలు అడ్వర్టైజ్ మెంటు బోర్డులు/హోర్డింగులు/ఆర్చీలు/ఎలక్ట్రానిక్ డిస్ ప్లే బోర్డులను నెలకొల్పుచున్నారు. సదరు అడ్వర్టైజ్ మెంట్లు ప్రదర్శించినందుకు గాను విజయవాడ నగరపాలక సంస్థ అద్దె రూపములో వసూలు చేయుటకు గాను ఈ దిగువ రేట్లను ప్రతిపాదించటమైనది.

| వరుస నెం. | బోర్డు వివరము | ఎ – తరగతి రూ. లలో | బి – తరగతి రూ. లలో | సి – తరగతి రూ. లలో |
|---|---|---|---|---|
| 1 | హోర్డింగులు 2.5 చ.మీ. కు | 6203.80 | 5584.88 | 4963.05 |
| 2 | బస్ షెల్టర్లు 2.5 చ.మీ. కు | 6203.80 | 5584.88 | 4963.05 |
| 3 | పోల్ యాడ్స్, డైరెక్షన్ బోర్డులు, ఎలక్ట్రికల్ స్తంభాలపై అడ్వర్టైజ్ మెంటు బోర్డులు, సిటీ కేబుల్స్ లేక ఇతర స్తంభాలు (బోర్డు ఒక్కింటికి) | 7447.50 | 6943.55 | 6448.42 |

| | | | | |
|---|---|---|---|---|
| 4 | బోర్డులు / 6 షీట్లు గల సినిమా వాల్ పోస్టర్స్ అతికించు బోర్డు సైజు 10x5 (బోర్డు ఒక్కింటికి) | 14886.18 | 13895.92 | 12902.73 |
| 5 | ఎలెక్ట్రానిక్ మీడియా డిస్ప్లే బోర్డులు (చ.అడుగునకు) | 2979.58 | 2979.58 | 2979.58 |
| 6 | ఆర్చీ ఒక్కింటికి | 297732.69 | 248111.07 | 225556.31 |
| 7 | రొటేటింగ్ విషన్స్ సైజు -4x6ft. ఫోర్ సైడ్స్ | 173677.14 | 148867.04 | 135334.38 |
| 8 | తాత్కాలిక ఆర్చీలు | 74433.91 | 59544.77 | 49621.62 |
| 9 | ఇన్ఫ్లామబుల్ బెలూన్స్ (నెల ఒక్కింటికి) | 24809.33 | 24809.33 | 24809.33 |
| 10 | ఫ్లూట్ బోర్డులు సైజు –2x1 గల బోర్డులు నెల ఒక్కింటికి | 126.71 | 97.25 | 88.40 |
| 11 | స్తంభాలపై నిలువుగా ఏర్పాటు చేయబడిన పోల్ యాడ్స్ సైజు –3x2 గల బోర్డులు నెల ఒక్కింటికి | 624.80 | 598.26 | 571.74 |
| 12 | మొబైల్ మీడియా బోర్డు సైజు 2.5 చ.మీ. కు | 4556.32 | 3949.22 | 3675.11 |
| 13 | గ్లో సైన్స్ బోర్డు – 2.5 చ.మీ. కు | 5467.00 | 4739.06 | 4370.65 |
| 14 | గోడల మీద ప్రకటనలు – 2.5 చ.మీ. కు | 2732.02 | 2369.53 | 2186.79 |
| 15 | నియాన్ సైన్స్ బోర్డు 2.5 చ.మీ. కు | 10934.02 | 9478.12 | 8741.32 |
| 16 | రోడ్డుకు సమాంతరముగా ఏర్పాటు చేయబడిన క్లాత్ బ్యానర్లు – (వారము ఒక్కింటికి) | 294.72 | 294.72 | 294.72 |
| 17 | ట్రాఫిక్ అంబరిల్లాస్ (ఒక్కింటికి) | 29471.77 | 23577.42 | 17683.06 |
| 18 | రోడ్ షోస్ (రోజుకు) | 2947.18 | 2357.74 | 1768.31 |
| 19 | ప్రజా శ్రేయస్సుకు సంబంధించిన ప్రకటన బోర్డులు 2.5 చ.మీ. కు | 6203.80 | 5584.88 | 4963.05 |
| 20 | ప్రైవేటు గోడలపై వాల్ పోస్టర్స్ – ప్రతీ 100 పోస్టర్లకు | 2947.18 | 2947.18 | 2947.18 |

విజయవాడ నగరపాలక సంస్థ చట్టంలోని సెక్షన్ 197, 198 మరియు 420ల ననుసరించి నగరపాలక సంస్థ పరిధిలోని రోడ్ల ప్రక్కన ప్రదర్శించే అడ్వర్టైజ్ మెంట్ల పైన పై పట్టికలో పేర్కొనబడిన ప్రతిపాదిత రేట్లను 2018-19 ఆర్థిక సంవత్సరము నుండి అడ్వర్టైజ్ మెంటు ఏజెన్సీలు మరియు వ్యాపార సంస్థల నుండి అద్దె రూపములో వసూలు చేయుటకు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(G1-163030/10)

36/65- విజయవాడ నగరపాలక సంస్థచే శాశ్వత ప్రాతిపాదికన నడుపబడుచున్న మాతా శిశు సంరక్షణ కేంద్రములు 1) షేక్ రాజా మునిసిపల్ కార్పోరేషన్ Maternity సెంటర్, కొత్తపేట 2) మునిసిపల్ Maternity హోం, రామరాజ్యనగర్ 3) కమ్యూనిటీ హెల్త్ సెంటర్, రాజీవ్ నగర్ మరియు 4) డా.కొడాలి పున్నయ్య మునిసిపల్ maternity హోం, కృష్ణలంక ఏరియాల నందు వున్న 4 Maternity సెంటర్లలో వైద్య సేవలు అందించుటకు గాను..

వైద్యులు అయిన 1) డా. Ch. రోహిణి, 2) డా. యస్. రోహిత్ నాగ సాయి 3) డా.స్వర్ణ లత, 4) డా. నజీర్ వారికి నెల వేతనము క్రింద ఒక్కొక్కరికి ప్రస్తుతము రూ.20,000/-లు చెల్లించుట జరుగుచున్నది. మరియు

2) డెంటల్ అసిస్టెంట్ సర్జన్ అయిన 1) డా. యమ్. వి.భాస్కర్, 2) డా. శ్రీమతి సౌమ్య గాయత్రి గార్లకు ప్రస్తుతము డా. యమ్. వి.భాస్కర్ గారికి నెలకు రూ.15,000/-లు మరియు డా. శ్రీమతి సౌమ్య గాయత్రి గారికి నెలకు రూ.18,000/-లు చెల్లించుట జరుగుచున్నది.

కావున G.O.Ms.No.27, dt.16-03-2018 ప్రకారము ఆయుష్ డిపార్టుమెంటు కమీషనరు గారి ఉత్తర్వులు అనుసరించి పైన ఉదహరించిన వారికి దాదాపుగా 50% పెంచి నెలకు ఒక్కొక్కరికి రూ.27,000/-లు చెల్లించుటకు గాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F1-108726/2017)

37/66- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1, 2 & 3 పరిధిలో ఉన్న ప్రధాన రహదారులు యు.జి.డి. పైప్ లైన్లు వేయుట వలన మరియు వర్షపు నీటి నిల్వ వలన అక్కడక్కడ గుంటలు ఏర్పడి దెబ్బతిని ఉన్నందువలన పాదచారులకు మరియు వాహనదారులకు అసౌకర్యం కలుగుచున్నది. ఇందుకు గాను ప్రధాన రహదారులను వెడల్పు చేసి పునర్నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. దీనిపై విజయవాడ కమీషనర్ గారు గౌరవ తూర్పు, మధ్య, పశ్చిమ నియోజికవర్గ శాసనసభ్యులు పర్యటించి ఈ క్రింది తెలిపిన ప్రధాన రహదారులను వెడల్పు చేయు పనులను చేపట్టవలసినదిగా కోరియున్నారు.

పై తెలిపిన పనులే కాక, ఐజిఎంసి, డి.ఆర్.ఆర్ స్టేడియంల యందు క్రీడల అభివృద్ధి కొరకు, మాకినేని బసవ పున్నయ్య స్టేడియం నందు జిమ్ పరికరములు ఏర్పాటు చేయుట కొరకు, స్విమ్మింగ్ పూల్స్ ను ఆధునీకరించుట కొరకు, అలాగే రైవస్ కాలువ కట్టపై పచ్చదనం పెంపొందించుటకు, డిస్నీ ల్యాండ్ అభివృద్ధి పరుచుటకు మరియు నగరపాలక సంస్థ ఖాళీ స్థలములందు పార్కుల అభివృద్ధి కొరకు పనులను చేపట్టవలసినదిగా కోరియున్నారు.

కావున క్రింది తెలిపిన పనులకు అంచనాలను తయారుచేయుట జరిగినది.

| Sl. No. | Divn No. | Name of the work | Amount ₹ in Lakhs |
|---|---|---|---|
| **Works Division-1** | | | |
| 1 | 26 | Providing end to end CC road to Andamani Brahmaih street from Guptha road to cement Road in 26th division | 76.07 |
| 2 | 27 | Providing end to end CC road to Gandhi bomma road from NH-9 to Manava mandir road in 27th division | 99.92 |
| 3 | 33 | Restoration UGD trenches with BT and CC at Cheruvu center area at 33rd division | 160.00 |
| | **Works Division-2** | | |
| 4 | 19 & 21 | Construction of CC Drains to both sides of Dornakal road from Prakasam road to via Vemula vari street to Eluru road and from Eluru road to Ryvas canal kotha vantena junction in 19th and 21st divisions. | 75.00 |
| 5 | 21 | Construction of CC Drains to Nakkala Road from Andhra Hospital to Eluru Road and cross roads to chiluku durgaiah street, Govindha Rajulu Naidu street, Narasimha Naidu street and Vishnu vardhanarao road street in 21st division. | 65.00 |
| 6 | 53 | Providing BT Road with Hot mix process to Gadde Venkata Ramaiah Nagar cross roads in 53rd division. | 110.00 |
| 7 | 53 | Providing BT Road with Hot mix process to Davu Buchaiah colony 1 to 5 cross roads in 53rd division. | 139.52 |
| 8 | 58 | Providing BT Road with Hot mix process to Doctors colony Roads in 58th division. | 51.50 |
| 9 | 21 | Providing CC roads to Vishnuvardhan rao street, Narasimhanaidu street and kallepallivari street in 21st division | 100.00 |
| 10 | 19 & 21 | Providing BT road from Nakkal road to Pushpa hotel junction in 19th & 21st divisions | 75.18 |
| | **Works Division-3** | | |
| 11 | 8 | Providing end to end shoulders with paver blocks, Foot paths, Centre Divider,storm water drain and BT surface to Nirmala convent road from NH Service road to MG Road in 13th Division. | 114.64 |
| 12 | 2 | Providing BT Road with Hot Mix process to internal roads 3,4,7,8,9 & 10 at Kanaka Durga nagar area in 2nd Division. | 76.50 |
| 13 | 2 | Providing BT Road with Hot Mix process to Main roads at Ganesh nagar area in 2nd Division. | 72.57 |
| 14 | 2 | Providing BT Road with hot mix process to Kamineni Nagar Main Roads in 2nd division | 62.66 |
| 15 | 2 | Providing BT Road with hot mix process to Kamineni Nagar Internal Roads in 2nd division | 80.55 |
| 16 | 14 | Providing BT Road with Hot Mix process to Dalith Christian Burial Ground near STP Ramalingeswara nagar in 14th Division. | 75.56 |
| | **Projects Division works** | | |
| 17 | | IGMC Stadium - Providing play court for Kabaddi, Tennis and Walking Track in IGMC Stadium | 56.50 |
| 18 | | DRR Stadium - Renovation of Play Court, Ventilation facility in DRR stadium | 124.00 |
| 19 | | Makineni Basavapunnaiah Stadium - Gym upgradation | 81.00 |

| | | | |
|---|---|---|---|
| 20 | | Renovation of Swimming Pool at Gymkhana Club main pool and toddler pool | 91.00 |
| 21 | | Faecal sludge sewage treatment plant 2 Nos of 10KLD | 200.00 |
| 22 | | Providing Greenery to Ryves canal left Bund | 200.00 |
| 23 | | Development of Raghavaiah Park | 75.00 |
| 24 | | Development of Ambedkar Park | 175.00 |
| 25 | | Development 4 vacant lands into parks in VMC | 200.00 |
| 26 | | Engaging consultancy services for preparation of DPR for corridor Improvement plan in Vijayawada City | 200.00 |
| | | **Total** | **2837.17** |

కావున, పై తెలిపిన 26 పనులకు అగు వ్యయము రూ.2837.17 లక్షలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి బడ్జెట్ నందు విజయవాడ నగరపాలక సంస్థ మౌలిక సదుపాయములు అభివృద్ధి పరుచుట కొరకు కేటాయించిన రూ.50.00 కోట్ల నిధుల నుండి Head of Account : **2217-05-191-11-07-310-319** నందు చేపట్టుటకు ప్రతిపాదనలను ప్రభుత్వము వారి ఆమోదము కొరకు పంపవలసి ఉన్నందున, కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ, వ్రాసిన ప్రియాంబులను కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

(Rc.E6-123860/2019)

38/67- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1,2,3 పరిధిలో ఉన్న ప్రధాన రహదారులు యు.జి.డి. పైప్ లైన్లు వేయుట వలన మరియు వర్షపు నీటి నిల్వ వలన అక్కడక్కడ గుంటలు ఏర్పడి దెబ్బతిని ఉన్నందువలన పాదచారులకు మరియు వాహనదారులకు అసౌకర్యం కలుగుచున్నది. ఇందుకు గాను ప్రధాన రహదారులను వెడల్పు చేసి పునర్నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. దీనిపై విజయవాడ కమీషనర్ గారు గౌరవ తూర్పు, మధ్య, పశ్చిమ నియోజికవర్గ శాసనసభ్యులు పర్యటించి ఈ క్రింది తెలిపిన ప్రధాన రహదారులను వెడల్పు చేయు పనులను చేపట్టవలసినదిగా కోరియున్నారు.

పై తెలిపిన పనులే కాక, ఐజిఎంసి, డి.ఆర్.ఆర్ స్టేడియంల యందు క్రీడల అభివృద్ధి కొరకు, మాకినేని బసవ పున్నయ్య స్టేడియం నందు జిమ్ పరికరములు ఏర్పాటు చేయుట కొరకు, స్విమ్మింగ్ పూ ల్స్ ను ఆధునీకరించుట కొరకు, అలాగే రైవస్ కాలువ కట్టపై పచ్చదనం పెంపొందించుటకు, డిస్నీ ల్యాండ్ అభివృద్ధి పరుచుటకు మరియు నగరపాలక సంస్థ ఖాళీ స్థలములందు పార్కుల అభివృద్ధి కొరకు పనులను చేపట్టవలసినదిగా కోరియున్నారు.

కావున, క్రింది తెలిపిన పనులకు అంచనాలను తయారుచేయుట జరిగినది.

| Sl. No. | Divn No. | Name of the work | Amount ₹ in Lakhs |
|---|---|---|---|
| **Works Division-1** | | | |
| 1 | 26 | Providing CC Road to Pardha Saradhi Street from Shadikhana Road Junction to R.K.Public School Road Junction at 26th Division Circle-I area. Rc.E6-130162/2019 | 19.55 |
| 2 | 27 | Providing CC road to Kota Vari street cross roads at Manava mandhiram road in 27th division Circle-I area Rc.E6-130163/2019 | 10.80 |
| 3 | 29 | Providing 160mm and 110mm dia HDPE water supply distribution pipe lines at Lakshmi nagar area & Sai Durga nagar colony cross roads in 29th division in Circle-I area. Rc.E6-130166/2019 | 19.60 |
| 4 | 25 | Construction of incomplete Community hall in Pothina Ganapathi Rao park in Mallikarjuna pet in 25th division. Rc.E6-143643/2018 | 40.20 |
| 5 | 26 | Providing CC road to Jonnavithulavari veedhi at 26th division | 25.90 |
| 6 | 26 | Providing CC road at Hemadri chalapathi rao street at 26th division | 26.50 |
| 7 | 26 | Providing BT road at Shadhikana North side road from Nehru statue to RTC workshop road junction at 26th division | 15.30 |
| 8 | 27 | Providing CC road to RTC work shop road cross roads connecting to lorry stand in 27th division | 21.87 |
| 9 | 27 | Providing CC road to Nandhini Pipes company road opp. Taj hotel in 27th division | 15.60 |
| 10 | 28 | Providing CC road to Siddi Appartment road connection to Priyadasini colony at HB colony in 28th division | 34.51 |
| 11 | 28 | Providing CC road to Apna Bazar cross road connection to Priyadasini Colony at HB Colony in 28th division | 43.07 |
| 12 | 28 | Providing CC road to HRT building back side road, HB colony in 28th division | 25.45 |
| 13 | 28 | Providing CC road to Darga plats tower road connection to NH-9 in 28th division at Circle-I area | 30.45 |
| 14 | 29 | Providing CC road to Patamata vari street cross road adjacent to Reliance fresh in 29th division | 13.75 |
| 15 | 30 | Providing CC road to Deendayal nagar at 30th division | 40.00 |
| 16 | 37 | Construction of RCC retaining wall to D.no.6-13/4-5/4 to 6-13/2-58 Aruna Convent Road from Gollapalem gattu 37th division hill area Rc.E6-133952 /2018 | 50.00 |

| | | | |
|---|---|---|---|
| 17 | 41 | Providing CC Road with UGD line to Karlapalem street (Approach road to SC area) in Poornanandampet of 41st division. Rc.E6-127853/2018 | 27.48 |
| 18 | 41 | Providing CC Road to Lakshman rao Street (Approach road to SC area) in Poornanandampet of 41st division. E6-127855/2018 | 34.00 |
| 19 | 48 | Providing CC Road to Nadar street in Pejjonipet of 48th division. Rc.E6-127850/2018 | 30.00 |
| | | **Works Division-2** | |
| 20 | 5 | Providing CC Road and 110mm dia HDPE water supply line to Canal road back side of SRR College in 5th division. | 34.74 |
| 21 | 19 | Construction of CC Drain to Pushpa hotel junction to IGMC Stadium Compound (E-seva Office) in 19th division. | 34.85 |
| 22 | 21 | Construction of CC Drain by the side of Vijaya Takis western side from Eluru road to Ryvas canal in 21st division. | 30.00 |
| 23 | 56 & 57 | Providing Under Ground Drainage Trunk main from Vambay Colony Master Plan Road to Ajith Singh nagar UGD Sump via Sriram Energy road in 56th and 57th divisions | 36.99 |
| | | **Works Division-3** | |
| 24 | 2 | Providing CC Pavement to Subbarao Colony cross roads in 2nd Division. | 30.11 |
| 25 | 2 | Providing CC Pavement to CTO Colony park road and 1st cross road in 2nd Division. | 22.75 |
| 26 | 2 | Providing CC Road to Connecting Bharathi nagar Main road to CTO Colony upto Pothuri residency in 2nd Division | 35.97 |
| 27 | 3 | Providing steps, Landings, Ramps to Ayyapanagar cross roads and CC Pavement to Kapula ramalayam cross roads and lurdu nagar cross roads and steps, Retaining wall and landings to RCM Church Cross road Christurajpuram hill area in 3rd Division. | 24.79 |
| 28 | 8 | Providing CC Road to Chennupati syam prasad road in 8th Division | 17.65 |
| 29 | 10 | Providing BT Road with Hot mix process to Karivepaku Thota Road in 10th division. | 24.35 |
| 30 | 10 | Providing CC Road to Venkatappaiah Road Balance Bit in 10th Division | 28.45 |
| 31 | 14 | Providing C.C Road & Drains to Balance Roads in Gandhi colony in Ramalingeswara Nagar , 14th division | 26.51 |
| | | **Projects Division works** | |
| 32 | | Renovation of Swimming Pool at Gurunanak colony and Upgration of Gym Equipments | 41.00 |
| 33 | | Renovation of Swimming Pool at Dr. KL Rao Park | 30.00 |
| 34 | | Rennovation of Sketing Court in Rajivgandhi park | 19.00 |
| | | **Total** | **961.19** |

కావున, పై తెలిపిన 34 పనులకు అగు వ్యయము రూ.961.19 లక్షలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి బడ్జెట్ నందు విజయవాడ నగరపాలక సంస్థ మౌలిక సదుపాయములు అభివృద్ధి పరుచుట కొరకు కేటాయించిన రూ.50.00 కోట్ల నిధుల నుండి Head of Account : **2217-05-191-11-07-310-319** నందు చేపట్టుటకు, ప్రతిపాదనలను ప్రభుత్వము వారి

ఆమోదము కొరకు పంపవలసి ఉన్నందున, కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ, వ్రాసిన ప్రియాంబులను కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

(Rc.E6-123860/2019)

39/68- ది.03-10-2018వ తేదీన యం.యస్.ఆర్. రెసిడెన్సీ అను పేరు మీద RACHIS CONSTRUCTIONS, నున్న పంచాయితీ ఏరియా వారు మంచినీటి సరఫరా ట్యాప్ కనెక్షన్ కొరకు అర్జీ పెట్టియున్నారు. ఈ ఏరియా యన్.యస్.సి బోస్ నగర్ వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న రోడ్డులో మునిసిపల్ కార్పోరేషన్ పరిధి ప్రక్కన ఉన్నది. ఈ ఏరియా నందు వాటర్ పైప్ లైన్లు లేనందున కొత్తగా లైన్ వేసినచో అంచనా మొత్తములో 50 శాతము కాంట్రిబ్యూషన్ చేయుటకు అంగీకరించినారు మరియు ట్యాప్ కనెక్షన్ చార్జీలు క్రింద రూ.1,55,000/-లు కట్టగలవారమని తెలియజేసినారు.

పైన పేర్కొన్న ఏరియా యన్.యస్.సి బోస్ నగర్ వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న రోడ్డులో మునిసిపల్ కార్పోరేషన్ పరిధి ప్రక్కన నున్న గ్రామ పంచాయితీ నందు ఉన్నది. ఈ ఏరియా నందు పైన లైను వేయుటకు అంచనా మొత్తము రూ.6,00,000/-లలో 50% కాంట్రిబ్యూషన్ పద్ధతిపై మంజూరు తదుపరి కమీషనర్ గారి ఆమోదము పొంది తక్కువ టెండర్ వేసిన కాంట్రాక్టర్ కు వర్క్ ఆర్డర్ ఇచ్చియున్నారు. ఈ అంచనాపై 50 శాతము అనగా రూ.3,00,000/-లు D.D.No.SBI, 454582, Dt.21-11-2018న చెల్లించియున్నారు. కావున యన్.యస్.సి. బోస్ నగర్ వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న రోడ్డులో మంచినీటి సరఫరా పైప్ లైన్ వేయుటకు అగు అంచనా మొత్తము రూ.6,00,000/-లు అగుననియు అందు రూ.3,00,000/-లు చెల్లించినారని తెలియచేయుచు కౌన్సిల్ వారి అమోదమునకు లోబడి ముందుగా తీసుకున్న చర్య ర్యాటిపై చేయవలసినదిగా మరియు వారికి మీటర్ పద్ధతిపై కుళాయి కనెక్షన్ ఇచ్చుటకు ది.22-06-2019 తేదీన కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

అందుపై C.R.No.10, dt.22-06-2019 తేదీన తీర్మానము నందు కౌన్సిల్ వారు ఆఫీస్ రిమార్కులు కోరియున్నారు.

కావున పైన పేర్కొనబడిన యం.యస్.ఆర్. రెసిడెన్సీ విజయవాడ నగరపాలక సంస్థ 59వ డివిజన్ యన్.యస్.సి బోస్ నగర్ నందు గల ELSR ఎదురుగా గల రోడ్డు నందు కలదనియు అందు మెయిన్ రోడ్ మునిసిపల్ పరిధి లోను, క్రాస్ రోడ్డు పంచాయితీ పరిధి లోను కలదనియు తెలియజేయుచు 50% కాంట్రిబ్యూషన్ పద్ధతిపై మంచినీటి పైపు లైను వేయుటకు రూ.6,00,000.00 లు మంజూరు మరియు ట్యాప్ డొనేషన్ రూ.1,55,000/-లు కట్టిన తరువాత రెసిడెన్సీ మీటర్ పద్ధతిపై యం.యస్.ఆర్. రెసిడెన్సీ వారికి మంచినీటి కుళాయి కనెక్షన్ ఇచ్చుటకు అనుమతి కోరడమైనది.

ఈ అంశమునకు సంబంధించిన Act / Bye-Laws మరియు గతములో ఏమైనా ప్రిసీడింగ్ కేసెస్ ఉన్నచో సదరు అంశములతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.

పై C.R.No.4, తేది.08-08-2019 గల అంశమునకు సంబంధించి నీటి సరఫరా బై-లా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మాత్రమే వినియోగించబడుచున్నది మరియు గతములో అంబాపురం పంచాయితీ ప్రాంతము నందు పైపు లైను వేసి నీటి సరఫరా కనెక్షన్ లు మీటరు రేటు పద్ధతిపై ఇవ్వటము జరిగినది.

కావున, MSR రెసిడెన్సీ విజయవాడ నగరపాలక సంస్థ పరిధికి ఆనుకొని, అంబాపురం పంచాయితీ ఏరియా నందు ఉన్నది. కనీస అవసరాలలో నీటి సరఫరా ముఖ్యమైనది కావున కాంట్రిబ్యూషన్ పద్ధతిపై పైపు లైను వేసి మీటరు రేటుపై నీటి సరఫరా కనెక్షన్ ఇచ్చుటకు కౌన్సిల్ ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E11-139419/2018)

40/69- విజయవాడ నగరము కాలుష్యరహిత స్వచ్ఛ నగరముగా తీర్చిదిద్దే స్వచ్ఛ నగరముగా లక్ష్యముతో విజయవాడ నగరపాలక సంస్థ పని చేయుచున్నది. అయితే ప్రస్తుతము ప్లాస్టిక్ వాడకము పెద్ద సమస్యగా తయారైనది. G.O.Ms.No.46, dt.20-06-2013 of Environment, Forests Science & Technology (ENV) Department మరియు G.O.Ms.No.349, dt.29-10-2018 of Municipal Administration & Urban Development Department మరియు విజయవాడ నగరపాలక సంస్థ వారి కౌన్సిలు తీర్మానము నెం.16/170, తేది.15-09-2017 ప్రకారము మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి సూచన ననుసరించి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ ప్లేట్ లు, ఒక్కసారి వాడే ప్లాస్టిక్ కప్పులు, ప్లాస్టిక్ పేపర్లు, ప్లాస్టిక్ స్ట్రాలు, థర్మోకోల్, ప్లాస్టిక్ వాటర్ ప్యాకెట్లు మొదలగు రీసైక్లింగ్ కు పనికి రాని ప్లాస్టిక్ వస్తువుల వాడకం నగర పరిధిలో పూర్తిగా నిషేధించడమైనది.

ఎటువంటి పరిశ్రమలు వాణిజ్య సంస్థలు కానీ, వ్యక్తులు కానీ వాడి పారవేసే ప్లాస్టిక్ ను తయారు చేయుట, నిల్వ చేయుట, సరఫరా చేయుట, రవాణా చేయుట మరియు అమ్మకము పూర్తిగా నిషిద్ధము. ఆ ప్రకారం కృష్ణా జిల్లా రాజ పత్రం గెజిట్ నెం.8(2), ది.21-08-2019న ప్రచురించడమైనది. అందు విధి విధానములు ఖరారు కూడా చేయటమైనది.

కావున, ప్లాస్టిక్ వినియోగం ప్రజా ఆరోగ్యమునకు, భంగకరముగాను మరియు వాతావరణ కాలుష్యమును పెంపు చేసి ఎన్నో విపరీత పరిణామములకు దారి తీయుచున్నందున ప్లాస్టిక్ ఉత్పత్తి గెజిట్ లో పై పొందుపరచు విధివిధానాలను అతిక్రమణ చేయు వారికి దిగువ విధముగా GST గల దుకాణదారులు / వ్యాపారస్తులకు జరిమానాలు విధించుటకు ప్రతిపాదించటమైనది. మొదటిసారిగా రూ.50,000/-లు రెండవసారి రూ.1,00,000/-లు మూడవ సారి ట్రేడ్ లైసెన్స్, GST లైసెన్సు కూడా రద్దు చేయుట జరుగును.

కావున ప్లాస్టిక్ వినియోగమును క్రమబద్ధీకరించుటకు పై విధంగా జరిమానాలు, చర్యలు తీసుకొనుటకు, విధించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(F2-140817/2017)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు

జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,

,, కమీషనరు గారి టేబుల్ నకు,

,, నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

తేది: 30-10-2019

ఆర్యా / ఆర్యాణి,

విషయము:- సమావేశములు - కౌన్సిల్ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

***

ది.30-10-2019 బుధవారం సాయంత్రం గం.04.30 ని.లకు జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ.

నకలు : అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

**ది.30-10-2019 బుధవారం సాయంత్రం గం.04-30 ని.లకు జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/30 | ర్యాటిఫై చేయడమైనది. |
| 2/31 | 1 సం.మునకు ఆమోదించడమైనది. |
| 3/32 | ఆమోదించుచూ కొన్ని పోస్టులను suppress చేసి ఈ పోస్టులను శాంక్షన్ చేయుటకు ప్రభుత్వము వారికి పంపుటకు తీర్మానించడమైనది. |
| 4/33 | ఆమోదించడమైనది. |
| 5/34 | ఆమోదించుచూ కొన్ని పోస్టులను suppress చేసి ఈ పోస్టులను శాంక్షన్ చేయుటకు ప్రభుత్వము వారికి పంపుటకు తీర్మానించడమైనది. |
| 6/35 | ఆమోదించడమైనది. |
| 7/36 నుండి 38/67 వరకు | ఆమోదించడమైనది. |
| 39/68 | ఆమోదించడమైనది. |
| 40/69 | ఆమోదించడమైనది. |

సం./- ఎ.ఎండి. ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

సం./- జి.చంద్రయ్య,
సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ,
నగరపాలక సంస్థ, విజయవాడ.